https://www.sreechakranews.com




# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 224 | కర్నూలు | శనివారం, 30 డిసెంబర్ 2023
SREECHAKRA TELUGU DAILY
పేజీలు 12 | వెల రూ. 5.00
Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

## ఆంధ్రప్రదేశ్‌లో పవన్‌కు అడ్రస్ ఉండదు





- పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం
- మోసాలు చేసేవారికి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు
- పవన్ కల్యాణ్ పై జగన్ ఘాటు విమర్శలు

**అమరావతి, డిసెంబర్ 29 (శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భీమవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అరాచక శక్తులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. దత్తపుత్రుడు పక్క రాష్ట్రంలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పవన్ కల్యాణ్ అడ్రస్ ఉండదన్నారు. చంద్రబాబు సీఎం అయితే చాలు అని అవే వేలకోట్లు రూపాయలని భావిస్తున్నారన్నారు. అసలు పొత్తులో ఎన్ని సీట్లు ఇచ్చినా అసలు సీట్లు ఇవ్వకపోయినా ఒప్పుకుంటాడన్నారు. మోసాలు చేస్తూ ప్రజలను దోచుకునేవారికి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని పవన్ కల్యాణ్‌పై ధ్వజమెత్తారు. ప్రజలు కోసం త్యాగాలు చేసే నాయకులు ఉంటారు. అయితే ఈ దత్తపుత్రుడు ప్యాకేజీల కోసం తనను నమ్ముకున్న వారిని త్యాగం చేసే రాజు పవన్ కల్యాణ్ అని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఆడవాళ్లను ఆట వస్తువులుగా చూస్తూ పెళ్లి అనే పవిత్ర వ్యవస్థను నాశనం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని జగన్ విమర్శించారు. నాలుగేళ్లకొసారి పెళ్లి చేసుకోవడం తిరిగి వారికి విడాకులు ఇవ్వడం మళ్ళీ మరొకర్ని పెళ్ళి చేసుకోవడం అలవాటుగా మారిందన్నారు. కార్లను మార్చినంతా సులభంగా భార్యలను మార్చుతున్నా పవన్ కల్యాణ్ ఈ రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలిస్తారన్న నమ్మకం లేదన్నారు. ఇలాంటివారిని మనం నాయకులగా ఎన్నుకుంటే రాష్ట్రంలో ఆడపిల్లలు పరిస్థితి దారుణంగా ఉంటుందని విమర్శించారు. సమాజంలో ఇటువంటి వ్యక్తులను ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు అయితే భావితరాలు వారు వారిని స్ఫూర్తిగా తీసుకుంటే నేటి సంప్రదాయం కుటుంబం వ్యవస్థ నాశనం అవుతుందన్నారు. ప్యాకేజీలు కోసం తమ పార్టీ కార్యకర్తలను తాకట్టు పెడుతున్న ఈ దత్తపుత్రుడు రాజకీయాలు చేయడానికి అర్హత లేదన్నారు. నాయకత్వం, విశ్వసనీయత లేని వారిని ఎన్నుకుంటే ప్రజలకు మంచి జరగదు అని సీఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్‌లో భాగంగా 23-2024 విద్యా సంవత్సరంలో జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికి అర్హలైన 8,09,093 మంది విద్యార్థులకు రూ.584 కోట్లు రూపాయలను పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.



## రెడ్ బుక్ అంశంపై స్పందించిన న్యాయస్థానం

- నారా లోకేష్‌కు నోటీసులు జారీ

**అమరావతి,డిసెంబర్29(శ్రీచక్ర):**

రెడ్ బుక్ అంశంపై సీఐడీ అధికారులు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్?కు నోటీసులు ఇచ్చారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన రోజు నుంచి అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని అరోపించారు. అడుగడుగునా తనకు అడ్డు తగులుతున్నారని నిరసనలు కూడా చేశారు. ఈ క్రమంలోనే రెడ్ బుక్ అంశం తెరపైకి వచ్చింది. తనను అడ్డుకున్న అధికారులు, నాయకుల పేర్లను రెడ్ బుక్ లో రాసుకున్నట్లు తెలిపారు లోకేష్. తమ పార్టీ వాళ్లను ఇబ్బంది పెట్టి, అసౌకర్యానికి గురి చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటానని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం తమపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. దీనిపై గతంలో కొందరు అధికారులు నారా లోకేష్?పై కంప్లైంట్ చేశారు. రెడ్ బుక్ పేరుతో నారా లోకేష్ తమను బెదిరిస్తున్నారని ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కోర్టు సూచనల మేరకు సీఐడీ అధికారులు లోకేష్?కు శుక్రవారం వాట్సప్?లో నోటీసులు పంపించారు. నోటీసులు అందుకున్నట్లు సీఐడీ అధికారులకు లోకేష్ సమాధానం కూడా ఇచ్చారు. అయితే ఈ కేసు విచారణ జనవరి 9కి వాయిదా వేసింది ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం. యువగళంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టిన నారా లోకేష్ కు కొందరు అధికారులు అడ్డు తగిలారని వారందరిపై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులపై బెదిరింపులకు పాల్పడినందుకు సీఐడీ అధికారులు నారా లోకేష్ కు నోటీసులు అందజేశారు.



## రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా?

**హైదరాబాద్, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసాపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ స్కీం అర్హుల విషయంలో కొత్త నిబంధనలు తెస్తున్నట్టు సమాచారం. రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా అందనుందా అనే చర్చ జరుగుతోంది. అలా గే, పెట్టుబడి సాయానికి పరిమితి విధించే దిశగా కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తోందా అనేది కూ డా ప్రశ్న. రైతుభరోసాకు రేషన్ కార్డును లింక్ చేసే దిశగా చర్యలు చేపట్టడమే అందుకు కారణం. ప్రస్తుతం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 'గ్యారెంటీ' దరఖాస్తులకు రేషన్ కార్డు ప్రతిని జత చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు మాత్రమే

▶ (మిగతా 2వ పేజీలో..)




## టీడీపీ కంచుకోట కుప్పం





- వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం
- టీడీపీ అధినేత చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

కుప్పం నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే కుప్పంలో అభివృద్ధి జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో చంద్రబాబు రెండోరోజు పర్యటిస్తున్నారు. కుప్పం ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద ప్రజలనుంచి వినతులను స్వీకరించి.. శాంతిపురం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం కుప్పం నియోజకవర్గానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలో ఉంటే కుప్పంలో హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందిచేవారమని చంద్రబాబు పేర్కొన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి హంద్రీనీవా ప్రాజెక్టును 87 శాతం పూర్తి చేస్తే.. మిగతా 13 శాతం కూడా పూర్తి చేయని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని దుయ్యబట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఇంతవరకూ.. ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని యద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతన్నలను ప్రోత్సహించేందుకు ఏ కార్యక్రమమైనా చేపట్టారా అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశం వైసీపీ నాయకులకు లేదని, ప్రజల్ని దోచుకోవడమే వాళ్ల పని అని విమర్శించారు. ఇసుక, భూములు, మద్యం, నీళ్లపై వీళ్ల కన్ను పడితే మటాష్ అయిపోతాయన్నారు. వైసీపీ నేతలంతా దొంగలు, గజదొంగలని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దోచుకున్న డబ్బంతా కక్కిస్తానన్నారు.





## సంపాదకీయం

# మారుతున్న రాజకీయ స్వరూపం !

ప్రశ్నించే గొంతులను వినిపించుకోకపోతే... ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకమవుతుందని పాలకవర్గాలు గ్రహించలేక పోతున్నాయి.ఈ యేడది పరిస్థితులు,పాలకుల తీరును గమనిస్తే ఇది స్పష్టంగా గమనించ వచ్చు. కేంద్రంలోని బిజెపి కావచ్చు ...లేదా ఉభయతెలుగు రాష్ట్రాల్లోని పాలకులు కావచ్చు..దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీల పాలకులు కావచ్చు..పాలకులుగా ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోలేక పోయారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ మూల్యం చెల్లించుకున్నారు. తనకు తిరుగులేదని, జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతానని చెప్పి విర్రవీగి చతికిలపడ్డారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పట్టించు కోకుండా ..మళ్లీ మాదే అధికారం అని విర్రవీగిన కెసిఆర్ అహంకారంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. ఈ యేడాది చివరలో ఇదో అద్భుత చరిత్రగా మిగిలిపోతుంది. గత ఐదేళ్లలో ధరలు దాడి చేశాయి. ఆర్థిక వ్యవస్థ కుదేలయింది. నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. స్థూల దేశీయోత్పత్తి జిడిపి బాగా క్షీణించింది. దేశంలోని కార్పొరేట్లు... వ్యాపారులు, భూస్వామ్యులు, బడా విదేశీ పెట్టుబడి దారులు మరింతగా బలపడ్డారు. అంతిమంగా సామాన్యులు బాగా బలహీనపడ్డారు. వీటిని చక్కదిద్దే ప్రయత్నాలు జరగడం లేదు. కేంద్రంలోని బిజెపి మరోమారు అధికారంకోసం అర్రులు చాస్తోంది. తెలంగాణ లో కనీసం పది పార్లమెంట్ సీట్లపై గురిపెట్టింది. మొన్నటి ఎన్నికల్లో కొంతమెరుగైన పరిస్థితిని గమనించి కావచ్చు... బిజెపిలో ఆశలు పుట్టాయి. అందుకే హైదరాబాద్ వచ్చిన అమిత్ షా ఇదే విషయం ఉద్బోధించి వెళ్లారు. ఆశపడడంలో తప్పులేదు. కానీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చామా లేదా అన్న చర్చ చేయడం లేదు. తెలంగాణలో ప్రజాపాలనకు తెరలేచింది. ప్రజలకు గొంతు విప్పే అవకాశం వచ్చింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం...ప్రజల్లో ఓ రకమైన భరోసా దక్కడం..గత పాలకుల పాపాలు బయటపడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం దేశంలో వస్తున్న మార్పులను గమనించడం లేదు. ఎదుటి పార్టీలను అణచివేయడం...డబ్బులను పప్పుబెల్లాల్లా పందేరం చేయడంతో తన అధికార పీఠాన్ని పదిలం చేసుకోవచ్చన్న ధీమాతో రాజకీయాలు చేస్తున్నారు. ఎపిలో కూడా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. షర్మిలను రంగంలోకి దింపడం ద్వారా పోయిన ప్రతిష్టను పొందాలని చూస్తోంది. ఇది సాధ్యమా కాదా అన్నది ముమ్ముందు తేలనుంది. అయితే పాలకులు మాత్రం ప్రజలు సమస్యలు తమ ఎజెండాలో లేవన్న స్థిరాభిప్రాయంలో ఉన్నారు. ఇకపోతే మోడీని వ్యతిరేకించే శక్తులు ఏకం కావడం మొదలయ్యింది. ఏకపక్ష నిర్ణయాలతో మోడీ ప్రజాభి ప్రాయాలను తుంగలో తొక్కుతున్నారు. ఇటీవల మూకుమ్మడిగా పార్లమెంటులో ఎంపిల సస్పెన్షన్ బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు పరాకాష్టగా చూడాలి. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర రాజకీయ ప్రయోజనాలు ఇచ్చిందనడానికి కర్నాటక, తెలంగాణ పరిణామాలు నిదర్శనంగా చూడాలి. ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనా విధానంపై చర్చకు అవకాశం ఇచ్చింది. ఇండియాకూటమిలో ఎన్ని లుకలుకలు ఉన్నా కాంగ్రెస్ కేంద్రంగా విపక్షాలు కలసి వెళ్లని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో ఎక్కడో ఒకచోట ప్రశ్నించే తత్వం రావాలి. కేంద్రంలోని బిజెపిని ఢీకొనేందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రత్యామ్నాయ శక్తులు సమాయత్తమవుతున్నాయి. అయితే పాలనలో ఉన్న వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయపార్టీలు తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ.. కేవలం మోడీవైపు వేలెత్తి చూపుతున్నాయి. దీనిని కూడా ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. నిజానికి స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి.. బిహార్‌లో బిజెపి ప్రభుత్వాన్ని వదిలించుకుని మహాకూటమి సర్కార్ ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్ వ్యవహారశైలి కూడా పెద్దగా ఆశాజనకంగా లేదు. ఢిల్లీలో బిజెపి ఉధృతిని అడ్డుకుని పంజాబ్,ఢిల్లీల్లో పాగా వేసిన అరవింద్ కేజ్రీవాల్ మరోవైపు సవాల్ చేస్తున్నా..ఆయన అనుచరులు కూడా పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చి కేసీఆర్ కూడా బిజెపిపై సవాళ్లు విసిరి చతికిల పడ్డారు. రాజకీయంగా చూస్తే, గడచిపోతున్న సంవత్సరం అంతా మోదీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీకి పెద్ద విజయాలనే అందించింది. తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లో సాధించిన విజయాలే 2024లో జరిగే ఎన్నికల్లో బిజెపి తిరిగి జాతీయ స్థాయిలో అధికారం చేజిక్కించు కుంటుందన్న ధీమాలో బిజెపి నేతలు ఉన్నారు. అందుకే బిజెపి తన పూర్తి దృష్టిని ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రీకరించింది. ప్రతిపక్షాలు నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపితో హోరాహోరీగా పోరాడు తున్నాయి. అయినా పెద్దగా విజయం సాధించడం లేదు. 2024 నాటికి కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో తలపడేందుకు సన్నద్ధం కాగలుగుతుందని తహతహలాడుతోంది. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ బిజెపి ఎందుకో దేశంలోని సామాన్యులను నేటికీ దరిచేర్చుకోవడం లేదు. ప్రధాన సమస్యలపై స్పందిం చడం లేదు. ఆర్థిక సమస్యలను,ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. 2024 ఎన్నికలకు జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక పక్షాలు ఏ రూపంలో వస్తాయన్నదానికి స్పష్టత లేదు. సిబిఐ,ఈడీలతో పాటు అనేక వ్యవస్థల్నీ బిజెపి పెద్ద ఎత్తున ఉపయోగిం చుకుని ప్రత్యర్థుల్ని నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలు పెరిగాయి. ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఇతర నేతలపైనే 95 శాతం పైగా సిబిఐ కేసులున్నాయి. ఇకపోతే ఏడాది చివరలో మరోమారు కరోనాకొత్త వేరియంట్ భయపెడుతోంది. ఇప్పటికీ దీనిపీడ విరగడ అయ్యిందన్న ధీమా రావడంలేదు. ఈ కారణంగా 2023 సంవత్సం ప్రజలకు ఎలాంటి ఆనందాన్ని ఇవ్వలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వదిలిపెట్టి పాలకులు, పార్టీలో ఎన్నికల్లో గెలవడమెలా...అన్న విషయంలో వ్యూహకర్తలతో మంతనాలు చేస్తున్నారు. ఈ తరహా రాజకీయాలు పోనంతవరకు దేశం బాగుపడదిన గుర్తించాలి.

## తిరుప్పావైతో భగవంతుడి సేవ ! (ఆధ్యాత్మికం )

**శ్రీరంగం,డిసెంబర్29(శ్రీచక్ర):**

ధనుర్మాసం అంతా సందడిగా సాగుతోంది. .మనం ఏర్పర్చుకున్న కర్మ బంధం అనేది ఒక దీపానికి పట్టిన మసి వలే మన అసలు స్థితిని గుర్తించ వీలులేనట్టుగా అంటి ఉంటుంది. మనకంటూ ఒక ఆనంద స్థితి ఉందని మరచిపోయాం. దాని వల్లే ఎన్నో క్లేశాలు పొందుతూ ఉన్నాం. భగవంతుడు మనల్ని తనంత ఆనంద స్థితికి చేర్చాలని అనుకుంటాడు. మనల్ని ఉద్ధరించడానికై భగవంతుడు ఎన్నోసార్లు అవతరించాడు. మనం ఉన్న ఈ కలియుగానికి భుజం భుజం రాసుకొనేంత చేరువలో ఉన్న ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడిగా వచ్చాడు. రామావతారంలో మాదిరిగాకాక తను కేవలం మానవుడిని అనే హద్దు అనేది లేకుండా శ్రీకృష్ణావతారంలోదేవుడిగానే వచ్చాడు . ఎన్నో లీలలు ప్రదర్శించాడు, ఎన్నో ఉపదేశాలు చేసాడు. మనల్ని బాగు చేద్దాం అని కొండంత ఆశతో వచ్చాడు, కానీ మనం మనమే తప్ప మనలో మార్పు అనేది లేదు. ఎండకు ఎండం. వానకు తడవం. గాలికి చెదరం. అట్లాంటి మన ప్రవృత్తికి విసిగి ఉన్న పరమాత్మని మనల్ని ఒక చోటికి చేర్చింది గోదాదేవి. సమస్త వేదాల సారం అని పిలవబడే తిరుప్పావైని భగవంతుణ్ణి చేరే మెట్ల మాదిరిగా అందించింది. ముప్పైపాటల తిరుప్పావైని ధనుర్మాస వ్రతంగా మనకు అందించింది. ఆమె పాడిన పాటల్లో గోపాలుడు ఉన్నాడు. ఆమె పాటలకు శ్రీరంగనాథుడే చలించి గోదాదేవిని తనవద్దకు రప్పించుకొని వివాహమాడాడు. మనకోసం తనను తానే సమర్పించుకుంది గోదాదేవి. ఆమెను స్వీకరించాడు అంటే, ఆమె మాటలని ఒప్పుకున్నట్లే కదా! ఆమె పాడిన పాటల్ని మనం పాడగలిగితే చాలు. తిరుప్పావై తమిళ సంప్రదాయంలో ఓ మహత్తర గ్రంథం. అందులో ఎన్నో భగవత్ విషయాలు దాగివున్నాయి.

# రేషన్ కార్డు ఉంటేనే రైతుభరోసా?


(మొదటి పేజీ తరువాయి)

గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. దాని ప్రకారమే దరఖాస్తులో రేషన్ కార్డు నంబర్, రైతుభరోసా కాలమ్ ఉన్నాయి. దీన్ని బట్టే పెట్టుబడిసాయానికి, రేషన్ కార్డుకు లింక్ చేస్తారన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. సాధారణంగా ప్రతిసారి సీజన్‌కు ముందుకు కొత్త రైతులు ఎవరైనా ఉంటే వారి నుంచి ఆయా ఏఈవోలు దరఖాస్తులు స్వీకరించి వారి పేర్లను రైతుబంధు జాబితాలో చేర్చుతారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాకు కొత్త రైతుల ఎంపికను ప్రత్యేకంగా రేషన్ కార్డుతో సంబంధం ఉన్నటువంటి గ్యారెంటీల దరఖాస్తులో చేర్చింది. ఇది ఏ మేరకు సక్సెస్ అవు తుందో పరిశీలించాక ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని తెలిసింది. ఆహార భద్రత నిబం ధనల ప్రకారం తెల్ల రేషన్‌కార్డు పొందాలంటే తడి భూమి 3.5 ఎకరాల వరకు, మెట్ట భూమి 7.5 ఎకరాల వరకు ఉండాలి. అంటే ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి గరిష్ఠంగా 7.5 ఎకరాల వరకు భూమి ఉంటుంది. దీంతో రైతుభరోసాకు తెల్ల రేషన్‌కార్డును లింక్ చేస్తే 7.5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు మాత్రమే పెట్టుబడి సాయానికి అర్హులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభు త్వం కూడా రేషన్‌కార్డు నిబంధనలకు కాస్త అటుఇటుగా భూ పరిమితి పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం రైతుబంధులో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా, 1.52 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో 8 నుంచి 54 ఎకరాల వరకు సుమారు 3 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరి వద్ద 26 లక్షల ఎకరాల భూమి ఉన్నది. వీరికి సుమారు రూ.13 కోట్ల వరకు రైతుబంధు అందు తున్నది. అయితే 8 ఎకరాల్లోపు రైతుల్లోనూ రేషన్‌కార్డు లేని రైతులు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు వారు రేషన్‌కార్డు లేకపోతే రైతుభరోసా ఇవ్వరా? అని ఆందోళన చెందుతున్నారు. ప్పటికే సీఎం, మంత్రుల సంకేతాలు తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ రైతుభరోసాలో భూ పరిమితికి మద్దతుగానే తన వైఖరిని వెల్లడించింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆ పార్టీ మంత్రి సీతక్క, సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రైతుభరోసా పరిమితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద భూస్వాములకు, పాడుపడ్డ భూములకు రైతుబంధు ఇస్తున్నారని, దీన్ని కచ్చితంగా సవరిస్తామని స్పష్టం చేశారు. గ్యారెంటీల దరఖాస్తు ఆవిష్కరణ సందర్భంగానూ రైతుభరోసా పరిమితిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించటంతో దీనిపై జోరుగా చర్చ జరుగుతున్నది. అయితే ఈ యాసంగి సీజన్‌కు నిబంధనల్లో మార్పులు చేర్పులకు సమయం లేకపోవటంతో ఈసారికి పాత పద్ధతిలోనే రైతుబంధు పంపిణీ చేస్తోంది.. వానకాలం సీజన్ నాటికి భారీ మార్పులు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా ఎకరానికి రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.7,500 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. అంటే ప్రస్తుతం ఏటా రూ.15 వేల కోట్లు అవసరం అవుతుండగా, ఇక నుంచి రూ.22,500 కోట్లు అవసరం కానున్నాయి. అయితే ఇంత ఆర్థిక భారం ప్రభుత్వానికి ఇబ్బందికరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..











# వేగంగా వ్యాపిస్తున్న కొత్త కోవిడ్ వేరియంట్

- **కేరళలో జేఎన్1 తీవ్ర వ్యాప్తి**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 29(శ్రీచక్ర):**

మరోమారు కరోనా మహమ్మారి ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పుడిప్పుడే వైరస్ భయం నుండి బయటపడిన ప్రపంచం కోలుకుంటుంది..ఈ క్రమంలోనే కోవిడ్ కొత్త రూపంలో కోవిడ్ కోరలు చాస్తుంది. కోవిడ్- 19 వైరస్ ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన జేఎన్1 విస్తృతంగా వ్యాపిస్తోంది.1 అనేది శరీరంలో ఉన్న రోగనిరోధక శక్తిని సులభంగా అధిగమించి మనుషుల్లోకి ప్రవేశించగల, ఎఫెక్టీవ్ వైవిధ్యంగా చెబుతున్నారు నిపుణులు. అంటే ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి అతి తక్కువ సమయంలోనే చేరుతుంది. ఇప్పుడు కేరళలోనూ జేఎన్1 తీవ్ర పరిస్థితి నెలకొంది. వరుస సెలవులు, వేడుకల సమయం కాబట్టి %జీఏ%1 కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందని అందరూ ఆందోళన చెందుతున్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో కోవిడ్ కేసుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. కేరళలో పరిస్థితి కాస్త విపరీతంగా ఉందని చెప్పొచ్చు. ఇదిలా ఉండగానే.. కొత్త కోవిడ్ వైరస్ వేరియంట్ %జీఏ%1 కూడా న్యుమోనియాకు దారితీస్తుందనే నిర్ధారణ ఆందోళనను రెట్టింపు చేస్తోంది. దీంతో కోవిడ్ కారణంగానే కాకుండా న్యుమోనియా కారణంగా కూడా ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా మారవచ్చు. %జీఏ%1 ఊపిరితిత్తులకు పెద్ద సవాలుగా మారనుందని తెలుసుకున్న నిపుణులు %జీఏ%1 వల్ల కలిగే అతిపెద్ద సమస్య న్యుమోనియా అని గమనించారు. చాలా మందికి వచ్చిన న్యుమోనియా చాలా తీవ్రంగా ఉందని, అది ప్రాణాపాయం కూడా కలిగిస్తుందని వైద్య నిపుణులు అంటున్నారు. కోవిడ్ వైరస్ వేరియంట్‌లో న్యుమోనియాకు దారితీసే అనేక మార్పులు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏదైనా సందర్భంలో, కోవిడ్-19 సోకిన వారు కొన్ని లక్షణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం మంచిదని సూచిస్తున్నారు. జ్వరం, నిరంతర దగ్గు, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలతో బాధపడేవారు వెంటనే వైద్యులను సంప్రదించటం ఉత్తమం అంటున్నారు. ఎందుకంటే.. 1 న్యుమోనియాకు దారితీస్తే కనిపించే లక్షణాలు ఇవే అంటున్నారు.. కోవిడ్‌కు వ్యతిరేకంగా టీకాలు వేయడం ఇప్పటికీ అత్యంత ప్రభావవంతమైన రక్షణగా చెబుతున్నారు. కానీ 1కి వ్యతిరేకంగా టీకాలు వేయడం గురించి ఖచ్చితమైన సమాచారం లేదు.



# జనవరి 4 నుంచి టీడీపీ బీసి ప్రచార యాత్ర

**అమరావతి,డిసెంబర్29(శ్రీచక్ర):**

ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ అన్ని వ్యూహాలను సిద్ధం చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పార్టీకి దూరమైన వర్గాలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. బీసీలను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం వివరాలు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని నారా లోకేశ్ విమర్శించారు. వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. అందుకే ఆయావర్గాల్లో చైతన్యం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జనవరి 4 నుంచి జయహో బీసీ కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించింది. ఈ కార్యక్రమం 2 నెలలపాటు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం తొలి విడతలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల్లో జరుగుతుందని లోకేశ్ తెలిపారు. క్షేత్రస్థాయి టీడీపీ నేతలు పర్యటిస్తారన్నారు. బీసీల కష్టాలు తెలుసుకుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. బీసీల కోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేస్తామని నారా లోకేశ్ ప్రకటించారు.బీసీలు బలహీనవర్గం కాదు..బలమైన వర్గమని నారా లోకేశ్ అన్నారు. వారి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. బీసీలకు పర్మినెంట్ కుల ధృవీకరణ పత్రం ఇస్తామని హామీ ఇచ్చారు. ఉపకులాలవారీగా నిధుల కేటాయిస్తామని ప్రకటించారు. టీడీపీ హయాంలో బీసీ సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టామన్నారు. ఎక్కువ సీట్లు బీసీలకే కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. ఓడిపోయే సీట్లు బీసీలకు వైసీపీ కేటాయిస్తుందని విమర్శించారు. మంగళగిరిలో వైసీపీకి ఓటమి ఖాయమన్నారు. కడప, పులివెందుల సీట్లు బీసీలకు ఎందుకివ్వరు? లోకేశ్ ప్రశ్నించారు.

# ట్రంప్‌కు షాక్ మీద షాకులు!

**వాషింగ్టన్, డిసెంబర్ 29(శ్రీచక్ర):**

రెండవ సారి అమెరికా అధ్యక్ష పీఠం అధిష్టించాలని బావిస్త న్న డొనాల్డ్ ట్రంప్‌కు దారులు ఒక్కొక్కటిగా మూసుకుపోతున్నాయి. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి త్వానికి పోటీ చేసేందుకు ఆయన అనర్హుడంటూ కొలరాడో న్యాయస్థానం ప్రకటించిన పట్టుమని పదిరోజుల గడవక ముందే.. మరో రాష్ట్రం షాక్ ఇచ్చింది. ట్రంప్ పోటీకి అనర్హుడంటూ మైనే స్టేట్ గురువారం ప్రకటించింది. అమెరికా చట్టసభ క్యాపిటల్ పై 2021, జనవరి 6వ తేదీన ట్రంప్ మద్దతు దారులు దాడి చేశారు. అయితే ఆ దాడికి అప్పటి దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే ప్రధాన కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్న సంగతీ తెలిసిందే. దీంతో.. వచ్చే ఏడాది జరగబోయే అధ్యక్ష ఎన్నిక మైనే స్టేట్ తరఫున పోటీ చేసేందుకు ట్రంప్ అనర్హుడంటూ అక్కడి ఎన్నికల విభాగం నిర్ణయించింది. దీంతో.. మైనే రాష్ట్ర కార్యదర్శి షెన్నా బెల్లోస్ గురువారం ప్రకటన చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి.. రిపబ్లికన్ పార్టీ తరఫున నామినేషన్‌లో ముందంజలో ఉన్నారు. కానీ 2020 ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రచారంతో ఆయన తిరుగుబాటును ప్రేరేపించారు. క్యాపిటల్‌పైకి కవాతు చేయాలని ట్రంప్ తన మద్దతుదారు లను కోరారు అని షెన్నా బెల్లోస్ పేర్కొన్నారు. ఇక.. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసేందుకు ఆయన అనర్హుడంటూ కొలరాడో కోర్టు ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. క్యాపిటల్ భవనంపై దాడికి సంబంధించిన కేసులోనే కోర్టు ఈ మేరకు సంచలన తీర్పు వెలువరించింది. అధ్య క్ష పదవికి పోటీ చేస్తున్న నేతపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.ప్రభుత్వానికి వ్యతిరేకంగా ట్రంప్ హింసను ప్రేరేపించారనడానికి బలమైన సాక్ష్యాలు ఉన్నాయని కోర్టు తీర్పు సందర్భంగా వ్యాఖ్యానించింది. అమెరికా రాజ్యాంగం లోని 14వ సవరణ సెక్షన్ 3 నిబంధన ప్రకారం.. ఆయన ప్రైమరీ ఎన్నికల్లో పోటీకి అనర్హుడని తేల్చింది. అయితే దీనిపై యూఎస్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌నకు అవకాశం కల్పించింది. అందుకోసం వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీంతో ట్రంప్ భవితవ్యాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. తాజా పరిణామాలతో (సర్వోన్నత న్యాయ స్థానంలో ఊరట లభిస్తే తప్ప).. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి కొలరాడో, మైనే స్టేట్ జరిగే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా నుంచి ట్రంప్ పేరును తొలగించాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది మార్చి 5న అక్కడ జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికలు.. నవంబరు 5న జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి.

https://www.sreechakranews.com
కర్నూలు
శ్రీచక్ర
శనివారం । డిసెంబర్ । 30 । 2023
Saturday । 30 । December । 2023
email: sreechakratelugu@gmail.com


# పోలీస్ శాఖలో సమర్థవంతమైన సిబ్బంది పనితీరు, మెరుగైన పోలీసింగ్‌తో నేరాల తగ్గుదల

- జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్

**కర్నూలు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



కర్నూల్ జిల్లా నందు పోలీస్ శాఖ సమర్థ వంతంగా పని చేయడం వల్లే 2023లో నేరాలు గణనీయంగా తగ్గాయనిపోలీస్లు కలిసి కట్టుగా పని చేయడం వలనే సాధ్యమైందని జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ శుక్రవారం విలేకర్ల సమావేశంలో వివరాలు తెలిపారు. పోలీసింగులో విన్నూత్న మైన మార్పులను తీసుకురావడం వల్లనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీ కృత ఉత్సాహంతో 2024లో మరింత మెరుగైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన సేవలను అందిస్తామని చేపారు. గత సంవత్సర0 తో పోల్చుకుంటే 2023లో అన్ని రకాలైననేరాల నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించింది. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయి లో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు.

**గణనీయంగానేరాలతరుగుదల..**

విజబుల్ పోలీసింగ్,అసాంఘిక శక్తుల పైన నిఘా,అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్థవంత నిర్వహణ, పీడియాక్ట్ ప్రయోగం, నాటుసారాపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్స్ పైన ఫోకస్ చేయడం, గంజాయిపైన కట్టడి వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పి తెలియజేసారు. 2022లో నమోదైన కేసులు 6985 నమోదు కాగా, 2023లో 5829కేసులు నమోదైనట్లు ఆయన తెలియ జేశారు.

**హత్యలు, హత్యాయత్నం, కోట్లట కేసులు..**

2022లో 39 హత్య కేసులు,2023లో 33 హత్య కేసులునమోదు కాగా 202 లో 86 హత్యయత్నం కేసులు, 2023లో 45 హత్యాయత్నం కేసులు నమోదు కాగా అదే విధంగా 2022లో 28 దొమ్మి కేసులు,2023లో 12 దొమ్మీ కేసులు నమోదు అయినాయి.గత సంవత్సరంతో పోల్చుకుంటేతగ్గుముఖంపట్టాయి.

**ఆస్తికి సంభందించిన నేరాలు..**

బీట్స్ ను రీ-ఆర్గనైజ్ చేయడం, నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగం, నిందితులపైన దర్యాప్తు,జైలు నుండి విడుదల అయిన నేరస్తులపై నిఘా, పొరుగు జిల్లాలు మరియు రాష్ట్రాలతో సమన్వయంతో, అనుమానితుల వెళ్లి ముద్రల పోల్చడం ద్వారా దొంగతనాలు తగ్గడం జరిగింది. 2023లో నేరస్తులను గుర్తించడంతో పాటు రికవరీ శాతం కూడా బాగా పెరిగింది.

**దోపిడీలు..**

2022లో 5 కేసులు, 2023లో ఎలాంటి కేసులు నమోదు కాలేదు.గత సంవత్సరంతో పోల్చుకుంటేపూర్తిగా తగ్గుముఖంపట్టాయి.

**బందిపోటు..**

2022లో 14 కేసులు, 2023లో 2 కేసులు నమోదు అయినవి.గత సంవత్సరంతో పోల్చుకుంటేపూర్తిగా తగ్గుముఖంపట్టాయి.

**దొంగతనాలు..**

2022లో 303 కేసులునమోదు కాగా, 2023లో 224 కేసులు నమోదు అయినాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే26% తగ్గుముఖంపట్టాయి.

**పగటి దొంగతనాలు..**

2022లో 49 కేసులునమోదు కాగా, 2023లో 26 కేసులు నమోదు అయినాయి.గత సంవత్సరంతో పోల్చుకుంటే47% తగ్గుముఖంపట్టాయి.

**రాత్రి దొంగతనాలు..**

2022లో 130 కేసులునమోదు కాగా, 2023లో 112 కేసులు నమోదు అయినాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే14% తగ్గుముఖంపట్టాయి.

**రోడ్డు ప్రమాదాలు..**

2022లో 601 రోడ్డు ప్రమాదాలు,2023లో 456 ప్రమాదాలు జరిగాయి. బ్లాక్ స్పాట్ ల ఐడెంటిఫికేషన్ మరియ రెక్టిఫికేషన్, ప్రమాద సమయాలను గుర్తించి ఆ సమయాల్లో పోలీసు నిఘా, ఎన్ఫోర్స్మెంట్ పెంచడం, ఏ రోడ్లలో ప్రమాదాలు జరుగుతున్నాయో గుర్తించి తగు చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు శాతంగణనీయంగా తగ్గడం జరిగింది.

**మహిళలపై తీవ్ర నేరాలు..**

విజబుల్ పోలీసింగ్, దిశ కార్యక్రమాల పటిష్ట అమలు, నేర ప్రభావిత ప్రదేశాల జియో మ్యాపింగ్, మహిళా పోలీసుల పర్యవేక్షణ తదితర చర్యల ద్వారా మహిళపై జరిగే తీవ్ర నేరాలు తగ్గుముఖం పట్టగా, కుటుంబ హింస కు సంభందించిన నేరాలను సైతం నియంత్రించడం జరిగింది. 2022 లో 6 వరకట్న మరణాల కేసులు, 2023లో 1 వరకట్న మరణాల కేసు నమోదుఅయినది. గత సంవత్సర%శీ%తో పోల్చుకుంటే83% తగ్గుముఖంపట్టాయి. 2022 లో 28 అత్యాచార కేసులు, 2023లో 28కేసులు నమోదుఅయినవి. ఇవి స్థిరంగావున్నవి. 2022లో 19 కేసులు, 2023లో 17 కేసులు నమోదుఅయినవి. గత సంవత్సరంతో పోల్చుకుంటే11% తగ్గుముఖంపట్టాయి. మరియు 2022 కేసులు, 2023లో 19 కేసులు నమోదుఅయినవి. గత సంవత్సరంతో పోల్చుకుంటే24% తగ్గుముఖంపట్టాయి.

**ఎస్ సి/ఎస్ టీలపై నేరాలు..**

గ్రామ సందర్శనలు, నేర ప్రభావిత ప్రదేశాలను గుర్తించి నిఘా ఉంచడం, జిల్లా రివ్యూ మీటింగులు, నేరస్తుల పట్ల కఠినమైన చర్యలు చేపట్టడం ద్వారా ఎస్ సీ/ఎస్ టీలపై జరిగే నేరాలు తగ్గుముఖం పట్టాయి. 2022లో 151కేసులు, 2023లో 150 ఎస్ సి/ఎస్ టి కేసులు నమోదు. గత సంవత్సర%శీ% తో పోల్చుకుంటే1% తగ్గుముఖం.

**సైబర్ నేరాలు..**

2022లో 56 కేసులు, 2023లో 39 కేసులు నమోదుఅయినాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే30 % తగ్గుముఖం.

**లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం..**

జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం 2023 లో నాలుగు విడతలు గా జరిగిన లోక్ అదాలత్ లో పోలీస్ శాఖకు సంభందించి మొత్తం 3935 కేసులను పరిష్కరించడం జరిగింది. అందులో 2550 కంపొండబుల్ ఐపీసీ కేసులు (భూమి, ఆస్తి, హక్కులపై వివాదాలు,చిన్న నష్టాలు, గాయాలు, చిన్న దొంగతనాలు, దోపిడీలు, సాదారణ స్థాయిలో హింస).వంటి కేసులు కాగా ఎస్ఎల్ఎల్ %ఽ% ఎక్సైజ్ కేసులు 251,ఐపిసి కాని ఇతర కేసులు మరియు పెట్టి కేసులు 1134 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించడం జరిగింది.

**మొబైల్ రికవరీ మేళా..**

బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ను రికవరీ చేసి మొబైల్ రికవరీ మేళాలో అందజేశారు. బాధితులలో ఇతర రాష్ట్రాలు, జిల్లాల వారు కూడా ఉన్నారు. ఇప్పటి వరకు మొత్తం 6719 మొబైల్స్ రికవరీ చేశాం.(వాటి విలువ సుమారు14.61 కోట్లు) మొబైల్ ఫోన్ పోతే పోలీస్ లింకును క్లిక్ చేసి మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తాం

**సిసికెమెరాలు..**

గ్రామాలు, పట్టణాలలో నేర నివారణకు సమస్యాత్మక, ఫ్యాక్షన్ ప్రభావితమైన 112ప్రదేశాలను గుర్తించి 428సిసి కెమెరాలను ఏర్పాటు చేశాం. 2022లో 339 కేసులు, 2023లో 292 కేసులు నమోదు అయినవి. 2022 లో 540 కేసులు, 2023 లో 634 కేసులు నమోదు అయినవి. 2022 లో 11 కేసులు, 2023లో 13 కేసులు నమోదు అయినవి. అదే విదంగా మట్కా, క్రికెట్ బెట్టింగ్, గాంబ్లింగ్ లలో 592 కేసులలో 1833 మందిని అరెస్ట్ చేయడం జరిగినది మరియు రూ1,51,97,000/- సీజ్ చేయడమైనదని ఎస్పీ వివరించారు.

# 3న విజయవాడలో రాష్ట్ర స్థాయి పంచాయితీరాజ్ సదస్సు

- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి

**కర్నూలు, డిసెంబర్ 29(శ్రీచక్ర):**



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో జనవరి 3వ తేది విజయవాడలో రాష్ట్రస్థాయి పంచాయతీ రాజ్ సదస్సును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందనీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 12,918 గ్రామాల నుండి రాజకీయాల కతీతంగా ప్రస్తుత మరియు మాజీ సర్పంచులను, ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, ఎంపీపీలను , జిల్లా పరిషత్ చైర్మన్ లను మరియు పట్టణాలలో ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కౌన్సిలర్లను, కార్పొరేటర్లను ఆహ్వానించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర పంచాయతీరాజ్ సదస్సుకు ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర కమిటీ ఆహ్వానించడం అయినది. వారు అంగీకరించి మీ సదస్సులో పాల్గొని మద్దతును ప్రకటిస్తానని తెలపడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సర్పంచులు ఎంపీటీసీలు ,జడ్పిటిసిలు, జిల్లా పరిషత్ చైర్మన్లు మరియు కౌన్సిలర్లు,కార్పొరేటర్లు ఎన్నికై దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా నిధులు , అధికారాలు లేక నమ్మి ఓటేసిన గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీరు శానిటేషన్, లైటింగ్, రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ మొదలగునవి కల్పించలేకపోతున్నారు. గ్రామ పంచాయతీలకు ,మండల పరిషత్లకు ,జిల్లా పరిషత్లకు రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం పంపినటువంటి 14,15 వ ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్ల రూపాయలు దారి మళ్లించి సొంత పథకాలకు వాడుకుంది. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం మన గ్రామాలకు మన గ్రామీణ ప్రజలకు సర్పంచ్, ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ల ద్వారా ఖర్చు చేయవలసిన 36 వేల కోట్ల రూపాయలు దారి మళ్లించి సొంత భవనాలకు వాడేసుకోవడం జరిగింది. ఈ నిధులన్నీ తిరిగి గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్లకు జమచేసి సర్పంచుల, ఎంపీటీసీల, జడ్పిటిసిల తో పనులు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వంపై గత 3సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు రాజకీయాలకతీతంగా ఉద్యమం చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో జనవరి ఒకటో తారీకు నుండి రెండో దశ ఉద్యమాన్ని పంచాయతీరాజ్ సమర శంఖారావం పేరుతో ప్రారంభించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించడం అయినది. కావున జనవరి 3వ తారీకు విజయవాడలో జరిగే పంచాయతీరాజ్ రాష్ట్ర సదస్సుకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని గ్రామాల నుండి రాజకీయాలకతీతంగా ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు మరియు అన్ని పట్టణాల నుండి కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి మన హక్కులను సాధించుకోవడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# అంకితభావంతో క్రీడా పోటీల్లో రాణించాలి

**కర్నూలు స్పోర్ట్స్, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వి నియోగం చేసుకొని అంకిత భావంతో క్రీడా పోటీల్లో రాణించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు అన్నారు. జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్డివో శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడలో ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తే ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తారన్నారు. రాష్ట్ర యోగా సంఘం చైర్మన్, 26వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30, 31 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో జరగబోయే 42వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని పతకాలే లక్ష్యంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, కోశాధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు భరత్, మనోహర్ దీప్తి, మాధవి దేవి పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతోనే మహిళ మృతి

- సంఘటనా స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడిన టి.జి భరత్
- బాదితురాలి కుటుంబానికి రూ. 20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలన్న టి.జి భరత్

**కర్నూలు, డిసెంబర్ 29(శ్రీచక్ర):**



కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 16వ వార్డు పరిధిలోని బుధవారపేటలో బహిర్భూమికి వెళ్లి లక్ష్మి (30) అనే మహిళ మృతి చెందింది. సంఘటన స్థలానికి టి.జి భరత్ వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల ప్రాంగణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ గుంతలో పడి మహిళ చనిపోయారన్నారు. సెప్టిక్ ట్యాంక్ మూసివేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. మహిళ మృతికి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులకు తక్షణమే రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. గతంలో ఇక్కడే బాలుడు చనిపోయారని. అయినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో మరొకరి ప్రాణాలు పోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కోవాలని ఆయన అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ వద్ద పరిశుభ్రతతో పాటు సరైన సదుపాయాలు తప్పక కల్పించాలని భరత్ కోరారు. సెప్టిక్ ట్యాంక్‌లను మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పోరేటర్ విజయకుమారి, మాజీ కార్పోరేటర్లు రామాంజనేయులు, పామన్న, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ బలోపేతానికి కృషి



**పెద్దకడబూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న స్పష్టం చేశారు. శు క్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె, చిన్నకడబూరు, రంగాపురం, తారాపురం గ్రామాలలో పర్యటించి జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో జనసేన కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని, జనసేన, టిడిపి కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ప్రజల బాగు కొరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కోసం విలాసవతమైన జీవితాన్ని వదలి ప్రజాక్షేత్రంలో సామాన్య జీవితాన్ని గడుపుతున్నారన్నారు. జనసైనికులు అందరు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పవన్ కళ్యాణ్ కు అండగా నిలబడాలని కోరారు. పవన్ కళ్యాణ్ , టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు కలిసి మేనిఫెస్టోని రిలీజ్ చేశారని, పూర్తి మేనిఫెస్టోను అమరావతిలో గాని, తిరుపతి బహిరంగ సభలోగాని ప్రజా సంక్షేమ పథకాలు విడుదల చేస్తారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామంజి, శ్రీనివాసులు, మహదేవ, అంజిరెడ్డి, గోపాల్, రాజశేఖర్,అశోక్, ప్రభుదాసు, మహేష్, ప్రకాష్, బజారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

- వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి



**పెద్దకడబూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర)**

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో గ్రామ సర్పంచ్ తిమ్మక్క , వైసీపీ నేత నరసప్ప ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డితోపాటు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి, వాటి లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని రావాలని తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందాలంటే 2024లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మీ వెన్నంటి ఉండే నాయకులను ఎమ్మెల్యేగా ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాల ఫలాలను మధ్య దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప, ఈరన్న, భీమన్న, మారెన్న, అళ్లయ్య, వీరేష్, ఎంపీడీఓ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్, ఏఈలు మల్లయ్య, వేణు గోపాల్, సాయికుమార్, ఏపీఓ రామన్న, వీఆర్వో సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలే లక్ష్యం... అందరూ గట్టిగా పని చేయాలి



- సమస్యాత్మక గ్రామాలపై గట్టి నిఘా ఉంచాలి
- ట్రబుల్ మాంగర్స్, రౌడీషటర్ల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలి
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు, డిసెంబర్ 29(శ్రీచక్ర):**

జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ శుక్రవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేసి, దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణా జరగకుండా బార్డర్ చెక్ పోస్టులలో గట్టి నిఘా ఉంచాలి. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం అందరూ గట్టి గా పని చేయాలి. ప్రజా శాంతికి భంగం కలిగించే వారి పై కఠినంగా వ్యవహరించాలి. నేర నివారణకు చర్యలు తీసుకోవాలి. లైసెన్సులు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలి. రౌడీ షీటర్స్ ల యొక్క పూర్తి వివరాలు వారి కదలికల పై పూర్తి సమాచారం కలిగి ఉండాలి. ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాల రూట్ మ్యాప్ ను , ఏమైనా సమస్యలుంటే ముందస్తు సమాచారం సేకరిస్తుండాలి. ట్రబుల్ మాంగర్స్ ను ముందుస్తుగా గుర్తించి బైండోవర్ చేయాలి. నాటు సారా తయారి, విక్రయ దారుల పై దాడులు నిర్వహించాలి. గ్రేవ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తులు చేపట్టాలి. డిఎస్పీలు ప్రతి రోజులు బైండోవర్ , కేసులు, కేడిలు, సస్పెక్టుల సమాచారం తెలుసుకోవాలి. ప్రతి గ్రామాలలోని పోలీంగ్ బూత్ ల వివరాలు, పోలీంగ్ బూత్ లోకేషన్, పరిసరాలు, రూట్ మ్యాప్ గురించి పోలీసులు ఇతర శాఖల సమన్వయంతో పూర్తిగా తెలుసుకొని పని చేయాలన్నారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపోందించుకోని సమస్యల గురించి ముందుస్తు సమాచారాన్ని సేకరిస్తుండాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. ఏలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు నేర నివారణ చర్యలు తీసుకోవాలి. బైండో వర్, ఐడి కేసుల వివరాలను ప్రతి రోజు స్పెషల్ బ్రాంచ్ ఎలక్షన్ సెల్ కు పంపిచాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు నాగభూషణం, విజయ శేఖర్, సుధాకర్ రెడ్డి, శివ నారాయణ స్వామి, పి. శ్రీనివాస రెడ్డి, సీతరామయ్య, ఇలియాజ్ భాషా, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జలదీక్ష



**పెద్దకడబూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామ శివారుల్లోని ఎల్లెల్సీలో అంగన్వాడీలు చేస్తున్న జలదీక్షకు టీడీపీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్ ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చుడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అంగన్వాడీ, పారిశుధ్య కార్మికులు, అన్ని వర్గాల వారిని మోసం చేస్తూ సమ్మెల రాష్ట్రంగా మార్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా సుప్రీంకోర్టు నిబంధనలు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, మీ న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిక్కన్న, పరమేష్, టీడీపీ నాయకులు నరసన్న, ఆదాము, తేజ, ఇమ్మానియేలు, గురునాథ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం జగన్ తోనే సాధ్యం



**పెద్దకడబూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్ పర్సన్ భాగ్యమ్మ, మాజీ ఎంపీపీ రఘురామ్ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా నాల్గోసారి బాలనాగిరెడ్డి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. జనం మెచ్చిన జన నాయకుడు, సంక్షేమ పథకాల రథసారథి, నవరత్నాలతో నవశకానికి నాంది పలికిన నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయి 14 సంవత్సరాలు అవుతున్నా ప్రజలందరి గుండెల్లో బ్రతికే ఉన్నారని, ఆయన కుమారుడు ముఖ్యమంత్రి జగన్ తండ్రి ఆశయ సాధనకై కృషి చేస్తూ రాష్ట్ర ప్రజల బాగోగుల విషయంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. రాష్ట్ర ప్రజల మేలు కోరే వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా, మంత్రాలయం ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. రాజకీయ సామాజిక న్యాయం చేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**కడప, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**




మహిళల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారిని రమణమ్మ తెలిపారు. శుక్రవారంకోటిరెడ్డి ఉమెన్స్ డిగ్రీ కళాశాల యందు వైస్ ప్రిన్సిపాల్శ్రీ గురివిరెడ్డి ఆధ్వర్యంలో లింగ ఆధారిత హింస మరియు లింగ వివక్షత నిర్మూలన అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాది కారి ఆదేశాల మేరకు జరిగినది. కార్యక్రమం నందు శ్రీమతి రమణమ్మ డిప్యూటీ మాస్ మీడియా విస్తరణ అధికారిని ,సునీత సైకాలజిస్ట్ ఒన్ స్టాఫ్/ సఖి సంస్థ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, లీగల్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ వరకుమార్ ,జె, ల్ శ్రీనివాసరావు ,దొరబాబు పార లీగల్ వాలంటీర్, విజయ లక్ష్మి, శశిదేవి సంబంధిత కాలేజ్ నేషనల్ స్కౌట్ సర్వీస్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రమణమ్మ మాట్లాడుతూ భ్రూణ హత్యల నివారణ కొరకు, లింగ వివక్షత నిర్మూలన కొరకు బాలికల లింగ నిష్పత్తి మెరుగుపరచడానికి సమాజంలో అవగాహన కల్గించాలని, గర్భస్థ పూర్వ పిండ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేఖ చట్టం 1994 గురించి అవగాహన కల్పించారు.. మరియు లింగ ఆధారిత హింస బాల.బాలికలు, అమ్మాయిలు.స్రీలు, మరియు పురుషుల పై జరుగుచున్న లైంగిక ,మానసిక,శారీరక హింస ,గృహ హింస, వరకట్నం, లింగ వివక్ష, బాల్య వివాహాలు గురించి వివరించారు.. అమ్మాయిలు జాగ్రత్తగా చట్టాలపై అవగాహన కలిగివుండాలనీ తెలిపారు. పార లీగల్ వాలంటీర్ వరకుమార్ గృహహింస,వరకట్న చట్టం, పిసి, పి ఎన్ డి టి చట్టం 1994 . బాల్య వివాహ చట్టాల గురించి వివరంగా తెలియ చేశారు. విద్యార్థినులు చట్టాల గురించి అవగాహన కల్గి, క్రమ శిక్షణ కల్గి ప్రవర్తించాలని ,వైస్ ప్రిన్సిపాల్ గురివిరెడ్డి తెలిపారు. సునీత సైకాలజిస్ట్ ఒన్ స్టాఫ్ సెంటర్ లేదా సఖి కేంద్రం వారు మాట్లాడుతూ యుక్త వయసులో ,తప్పులు చేయకుండా, మంచి ప్రణాలి కతో ఉండాలని. సఖి కేంద్రం బాధితులకు అందించు సేవల గురించి తెలిపారు. ఈ కార్య క్రమము నందు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు మరియు ఎన్ఎస్ఎస్ అధికారినిలు లక్ష్మి దేవి, శశిదేవి పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి!






- జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
- జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 38,531 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.29.33 కోట్లు జమ

**కడప, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని.. గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదని "జగనన్న విద్యా దీవెన" పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ కేంద్రం బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా.. 2022- 23 విద్యా సంవత్సరానికి సంబంధించి.. 4వ విడత "జగనన్న విద్యా దీవెన" లబ్ధి మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి.. అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించేందుకు కడప కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఎపి హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బి. విజయలక్ష్మి, కేంద్ర మిషన్ శక్తి కమిషన్ సభ్యురాలు మూలే సరస్వతి లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం... 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 38,531 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన" లబ్ది మొత్తం రూ. 29,33,98,016ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు.. జిల్లా కలెక్టర్ అతిథులతో కలిసి అందజేశారు. అనంతరం.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం.. ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు... లబ్ది పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. "జగనన్న విద్యాదీవెన" అనే పథకం.. రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని.. చదువుపై ఏకాగ్రతతో.. భవిష్యత్ లక్ష్యం పైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి 4వ విడత "జగనన్న విద్యా దీవెన" పథకం ద్వారా.. జిల్లాకు మంజూరైన లబ్ది మొత్తం వివరాలు.. జిల్లాలో మొత్తం 38,531 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 29,33,98,016 లు మంజూరైంది. అందులో ఎస్సి సంక్షేమం కింద 9,071మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6.67 కోట్లు విడుదలైందన్నారు. ఎస్టి సంక్షేమం కింద 646 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.44.81 లక్షలు విడుదలైందన్నారు. బిసి సంక్షేమం కింద 13,279 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.9.50 కోట్లు విడుదలైందన్నారు. ఈబిసి కింద 6,562 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6.33 కోట్లు విడుదలైందన్నారు. కాపు సంక్షేమం కింద 4,656 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.3.62 కోట్లు విడుదలైందన్నారు. ముస్లిం మైనారిటీ కింద 4,212 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.2.66 కోట్లు విడుదలైందన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కింద 105 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8.46 లక్షలు విడుదలైందన్నారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబందిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అని.. "జగనన్న విద్యా దీవెన" లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదురయితే... సంబందిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ, ఎస్సి, మైరారిటీ కార్పొరేషన్ల ఈడీలు డా. వెంకట సుబ్బయ్య, డా.వి. బ్రహ్మయ్యలు, మనోజ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫైషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన మల్లిక అనే ఆవిడకు బ్రెయిన్ ట్యూమర్ ఉందని ఆపరేషన్ కొరకు 5 లక్షల రూపాయలు ఖర్చవుతుందని మావద్ద 500 రూపాయలు కూడా లేని బీద స్థితిలో ఉన్నామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వద్దకు వచ్చి తెలుపుగా వెంటనే స్పందించిన ఆయన ఆరోగ్యశ్రీ కి సంబంధించిన సీఎంఓ ఆఫీసుకు ఫోన్ చేసి 3 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని తెప్పించి తన సొంత డబ్బులు 1లక్ష 50 వేల ఆపరేషన్ చేయించు కోని సంతోషంగా తిరిగి రావాలని వివరించారు. అందుకు ఆ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్ రెడ్డి, కమాల్ భాష, కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, మూడవ వార్డు ఇంచార్జ్ కృష్ణార్జున రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా చర్యలు పటిష్టం చేయాలి

- జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జేసీ జి.గణేష్ కుమార్

**కడప, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రోడ్డు భద్రత చర్యలను పటిష్టం చేసేందుకు అధికారులు కొంచం కఠినంగా వ్యవహరించాలని జిల్లా జేసీ జి.గణేష్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో లో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, అలాగే.. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా.. నగరంలోని ప్రధాన రోడ్లపై యువత బైకు రైడింగ్ విన్యాసాలను చేసే అవకాశం ఉన్నందున.. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలింగ్ ఇవ్వడం, ప్రత్యేక నిఘా ఉంచడం వంటి చర్యలను కఠినతరం చేయాలన్నారు. ప్రజల ప్రాణ భద్రతే ధ్యేయంగా.. చర్యలు చేపట్టాలన్నారు. యువతకు వాహనాలను కొనిచ్చే తల్లిదండ్రులు కూడా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేయాలని సూచించారు. పరిమిత వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ.. రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సమన్వయ కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్ అండ్ బి డి.ఇ. మాధవి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, పీఆర్, విద్యుత్ శాఖల ఎస్.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి పంచాయతీలో డ్రైనేజీని శుభ్రం చేయిస్తున్న కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

మండల పరిధిలోని పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రామేశ్వరం నుండి వయా కొత్తపల్లె కానపల్లె వరకు వెళ్లే డ్రైనేజీ కాలువ పూర్తిగా బ్లాక్ కావడంతో కొత్తపల్లి పంచాయతీ ప్రజలు దుర్గంధంతో ఇబ్బంది పడుతూ ఉన్నారన్న విషయాన్ని తెలుసుకున్న కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ మరియు కడపజిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వెంటనే హిటాచి ద్వారా కాలువలోని సిల్టును తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తపల్లి పంచాయతీ పరిధి నుండి కానపల్లి వరకు మురుగుకాలువలోని సిల్ట్ ను తీసి మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టానని కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కడప జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు. ఎంతో అభివృద్ధి చెందుతున్న కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఎవరైనా సరే నివాసాలు ఏర్పాటు చేసుకోవాలన్నా వెంటనే అనుమతులను ఇస్తామని అటువంటి వారు ఎవరైనా ఉంటే తమను కానీ పంచాయతీ కార్యాలయంలో గాని కలిసి తమ పనిని చేసుకోవాలని కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు.

## రాజధాని లేకుండా చేసిన జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రాజధానిని అతలాకుతలం చేసిన మూర్ఖపు ముఖ్యమంత్రి జగన్ అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 44వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 41వవార్డు కేశవనగర్, కుమ్మర కొట్టాలు, వెంకటేశ్వర్ల పేట హరిజనవాడ వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చౌడం వెంకటకొండయ్య భోగా వీరయ్య బాలవీరయ్య కొంగతి సుబ్బారాయుడు నాగార్జున నాగభూషణం ఆచారి వీరారెడ్డి కోరివేముల నాగయ్య బిబాబు బచ్చల వీరప్రతాప్ మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు పాములేటి నరసింహులు ద్వారసల గురివిరెడ్డి యర్రన్న సోమా బాలయ్య తలారి పుల్లయ్య బోనం గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**ప్రొద్దటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేస్తున్న నిరవధిక సమ్మెలో శుక్రవారం పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు, వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ కనీసం వేతనం కూడా ఇవ్వకుండా అంగన్వాడీలతో వైసీపీ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని, వేలాది మంది అంగన్వాడీ మహిళలు గొంతెత్తి అరుస్తున్నా ప్రభుత్వంలో కదలికలేదని మండిపడ్డారు. ఈ సమ్మెలో పాల్గొంటున్న వారికి చేయూతగా, అంగన్వాడీ సంఘానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి, వారికి ప్రతి రోజు అన్న క్యాంటీన్ ద్వారా భోజన వసతి ఏర్పాటు చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే, అంగన్వాడీ వర్కర్ల సమస్యల్ని మా అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని, మీ అందరికి తోడుగా నేను నిలబడతానని సిఎం సురేష్నా నాయుడు హామీ ఇచ్చారు. ఈ అంగన్వాడీ సమ్మెలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్ ముక్తియార్, టౌన్ ప్రెసిడెంట్ ఈ. వి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 23,24వార్డ్ ఇంచార్జి %డ%టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా తదితరులు పాల్గొని అంగన్వాడీలకు మద్దతు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రూ 49 లక్షలు స్వాధీనం..!

- ఎస్ఐ శ్రీనివాసులు




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు పట్టణంలో నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రయివేట్ బస్సులో ఇద్దరు వ్యక్తుల నుంచి 49 లక్షల రూపాయలు శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అక్రమంగా డబ్బులు తరలిస్తున్నారనే సమాచారం మేరకు పంచాయతి దారుల సమక్ష్యంలో దువ్వూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలను తనిఖీ చేస్తూ ఉండగా ప్రొద్దటూరు వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళుతున్న ఏపీ 04 యు బి 0772 నెంబర్ గల కె ఎమ్ ఆర్ ట్రావెల్ వాహనం ను తన సిబ్బందితో పంచాయతి దారుల సమక్ష్యంలో పై తెలిపిన ట్రావెల్ వాహనం ను ఆపి అందులో ఉన్న ప్యాసెంజర్ ల యొక్క లగేజి బ్యాగ్ లను తనిఖీ చేస్తూ ఉండగా అనుమానంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న బ్యాగులను పరిశీలించగా అందులో 49,00,000 రూపాయలు ఉన్నాయన్నారు. వాటికి సంబందించిన సరైన ఆధారాలు చూపించమని అడుగగా అందుకు వారు సరైన సమాచారం, పత్రాలు చూపించలేదని ఆయన వివరించారు.కావున ఈ విదంగా సరైన పత్రాలు, రుజువులు లేకుండా ఇంత మొత్తంలో డబ్బులు తీసుకొని వెళ్ళకూడదు అని తెలిపి తదుపరి చర్య నిమిత్తం వారి దగ్గర రెండు బ్యాగులలో ఉన్న మొత్తం 49,00,000 రూపాయలను, పంచనామా ద్వారా స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఆ డబ్బులకు సంబందించిన వ్యక్తులు గంగిరెడ్డి సుబ్బారెడ్డి,పంగా జయరామి రెడ్డిలకు సంబంధించింద న్నారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బులు పట్టుకొనుటకు కృషిచేసిన మైదుకూరు రూరల్ ఇన్స్పెక్టర్ ని, దువ్వూరు సబ్-ఇన్స్పెక్టర్ ని దువ్వూరు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు.

## జమ్మలమడుగు డీఎస్పీకి అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



జమ్మలమడుగు సబ్ డివిజన్‌లో డిఎస్పీగా నాలుగు సంవత్సరాల నాలుగు నెలలు పాటు సుదీర్ఘంగా విధులు నిర్వహించిన డి.ఎస్.పి నాగరాజు కు శుక్రవారం కర్నూల్ అడిషనల్ అడ్మిన్ ఎస్పీగా ప్రమోషన్ వచ్చినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే డి.ఎస్.పి నాగరాజు జమ్మలమడుగు సబ్ డివిజన్లో సుదీర్ఘకాలం పనిచేసి ఎంతోమందిని ఆకట్టుకున్నారు ఈయన పరిధిలో ఈయన పనితీరును చూసి ప్రతి సంవత్సరం జిల్లా ఎస్పీ ప్రశంస పత్రం అందజేసేవారు. 2001 2002 కరోనా గడ్డు కాలంలో ఎన్నో విప్లవాత్మకమైన చర్యలు తీసుకొని ప్రజలు ఏలాంటి ఇబ్బందులు పడకుండా ఎన్నో చట్టరీత్యా చర్యలు తీసుకొని ప్రజల మన్నలను పొందిన ఏకైక సిన్సియర్ ఆఫీసర్గా పేరుపొందారు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా డ్యూటీ విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించేవారు. పేదవారిపట్ల మనసున్న మహారాజుగా వ్యవహరించి తన వద్దకు వచ్చిన ప్రతి ఫిర్యాదు దారుని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు నిర్భయంగా విని వెంటనే వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసేవారు. జమ్మలమడుగు సబ్ డివిజన్లోని ఉన్న అధికారులతో స్నేహపూర్వకంగా ఉంటు లా అండ్ ఆర్డర్ విషయంలో నిష్పక్ష పాతంగా వ్యవహరించేవారు ఇక్కడ నాలుగున్నర సంవత్సరాల పాటు ఉండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మొండి ధైర్యంతో ముందుకు వెళ్లేవారు. డ్యూటీ విషయంలో ఆయన చేసిన సాహసాలు ఉన్నత అధికారులు గుర్తించి ప్రమోషన్ కల్పించడం సంతోషమని పట్టణ ప్రజలు మేధావులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో చేసిందేమీ లేదు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని ప్రొద్దుటూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని, ఈ నాలుగున్నర సంవత్సరముల కాలంలో వైసీపీ చేసిందేమీ లేదన్నారు. ప్రొద్దుటూరు లో ప్రజలకు మంజూరు చేసిన 25 వేల ప్రభుత్వ గృహాలలో 10 ఇల్లు కూడా ఇంకా పూర్తి కాలేదని, ప్రొద్దుటూరు కు ఇచ్చిన 25 వేల ఇళ్లకు ఒక్కో ఇంటికి లక్ష ఎనభై వేలు కేంద్రం ఇస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రొద్దుటూరు లో జరిగిన ప్రతి క్రైం లో వైసీపీ నేతల హస్తం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయసహకారాలు లేకుండా ఏపీ లో వచ్చే ఏ ప్రభుత్వం అయిన మనుగడలేదని స్పష్టం చేశారు. ఉద్యోగుల జీతభత్యాలు సైతం కేంద్రప్రభుత్వం నిధులతో చెల్లిస్తున్నారని, ప్రజలకు వైసీపీ చేసిన మేలు ఏంటో చెప్పడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆరవేటి సుబ్రహ్మణ్యం, పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోండి ..!

- బిజెపి ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మాచనూరు సుబ్బారాయుడు పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరు మండలంలోని బుక్కాయపల్లి, అనపూసత్రం గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయా గ్రామాల్లోని ప్రజలు పథకాలను తెలుసుకుని వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణాటక ఎల్లారెడ్డి , మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు , దువ్వూరు మండల ఇంచార్జ్ రాజమోహన్ రెడ్డి ,మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ , ఖాజీపేట మండల అధ్యక్షుడు అజయ్, బిజెపి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది,పంచాయతీ సెక్రటరీ, వెలుగు సిసి, ఎపిఓ,104 వాహనం డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాయపల్లి లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**రాప్తాడు :** రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పంచాయితీలోని చిన్మయ నగర్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్సిపి శ్రేణులు, వాలంటీర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు పై ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## శీర్పి గ్రామంలో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

రాప్తాడు : బెళుగుప్ప మండలం శీర్పి గ్రామంలో శనివారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డెరక్టర్ దుద్దేకుంట రామాంజినేయులు, సర్పంచ్ వెంకటేశులు, రమనేపల్లి సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ యశోదమ్మ, మండల కన్వీనర్ మచ్చన్న, ములకనూరు తిమ్మరాయుడు, వైపి రమేష్, గోళ్ళ వెంకటేశలు, డిఎన్ మూర్తి పాల్గొన్నారు.

# నీటికి కటకట



- ఇబ్బందులు పడుతున్న గూడూరు పట్టణ వాసులు

**గూడూరురూరల్, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

పట్టణంలోని అశోక్ నగర్ నమాజ్ కట్ట వంటి పలు ఏరియాల నందు గత మూడు రోజులుగా నీళ్లు రావడం లేదు పట్టించుకోని మున్సిపల్ అధికారులు అవస్థలు పడుతున్న ప్రజలు పట్టి పట్టనట్టు మునిసిపల్ కమిషనర్ ఈ డిసెంబర్ నెలలో నాలుగోసారి నీళ్లు రాకుండా ఉండటం కనీసం ఈ ప్రాంతానికి నీళ్ళ ట్యాంకులు పెట్టి తోలుద్దామన్న బాధ్యత కూడా లేకుండా పోయింది మున్సిపల్ కమిషనర్‌కి ఇక్కడ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు దయచేసి మున్సిపల్ కమిషనర్‌ని ఈ అశోక్ నగర్‌కి నీళ్లు వచ్చేలా చూడండి ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అమ్మవారి సేవలో యాంకర్ శ్యామల



**తిరుచానూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని యాంకర్ శ్యామల శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ట్రాఫిక్ నియంత్రణ కొరకు నూతన పద్ధతులు పాటించాల్సిందే

- ఎస్ఐ బ్రహ్మనాయుడు



**సూళ్లూరుపేట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

పెరుగుతున్న ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సూళ్లూరుపేట పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు నూతన పద్ధతులను పాటించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని దీనికి పట్టణవాసులు అందరూ సహకరించాలని ఎస్ఐ. వి.బ్రహ్మనాయుడు తెలిపారు. పట్టణ వీధులలో ద్విచక్ర వాహనాల పార్కింగ్లో మార్పులు తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట పట్టణంలో ద్విచక్ర వాహనాల తాకిడి ఎక్కువగా ఉండడంతో వాటిని పట్టణ విధులు రోడ్డుకు ఇరువైపులా అడ్డుగోలుగా పెట్టి వేయడంతో అ మార్గంలో పయనించే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసే విధానంలో మార్పులు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని రోడ్లకు ఒక వారం ఒక ప్రక్క మాత్రమే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడం మరో వారం మరో ప్రక్క పార్కింగ్ చేసేలా చేయడం ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అందరూ సహకరించిన వారవుతారన్నారు.

# డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి

- విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ

**సూళ్లూరుపేట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



సూళ్లూరుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం పై కలిగే నష్టాలను ,ప్రమాదాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రాన్ని నడిపించడం కోసం విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మ జస్వంత్ ప్రకృతి కుమార్ మరియు సెబ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

# విజయాలకు మారుపేరే విజయ శాంభవి










- పేదరికాన్ని అధికమించి క్రీడల్లో ప్రతిబ చూపుతూ...
- ప్రభుత్వ కళాశాలకు స్వర్ణ పథకం
- జగనన్న జాతీయ క్రీడల్లో స్థానం

**తిరుపతి, డిసింబర్ 29 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం అబాక గ్రామానికి చెందిన దెయ్యాల శేఖర్,సరస్వతి లకు జన్మించిన ఈ విజయ శాంభవి విజయాలకు మారుపేరుగా నిలుస్తుంది. తను పాల్గొన్న ప్రతి క్రీడలోను విజయం సాధిస్తూ...ఎన్నో పథకాలను అందుకుని విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది. చినతనం నుండి క్రీడలపై మక్కువ గమనించిన విజయసంభవి తండ్రి ఆమెను ప్రోత్సహించారు. ఇటు చదువుకుంటూనే... అటు క్రీడల్లోనూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. దెయ్యాల విజయ శాంభవి సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఇటీవల పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్19 బాలికల విభాగం 100మీటర్లు హర్డిల్స్‌లో మొదటి స్థానం సంపాదించి బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది. ఈనెల 25వ తేదీన మహారాష్ట్రలో జరగనున్న జగనన్న జాతీయ స్థాయి పోటీల్లో స్థానం సంపాదించారు.

# మద్యం అక్రమంగా విక్రయిస్తే చర్యలు

- 30 మద్యం సీసాలు స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్
- గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్

**గూడూరురూరల్, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు అని గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ నిబంధలనకు విరుద్ధంగా అక్రమంగా తీసుకొస్తున్న 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు గూడూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని చావటపాలెంలో అక్రమ మద్యం బాటిల్స్‌ను స్వాదీనం చేసుకున్నారు రాత్రి 12 గంటల సమయంలో రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించామన్నారు. సుమారుగా 30 మద్యం బాటిల్స్ స్వాదీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేశారు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా 30 మద్యం బాటిళ్లు తీసుకొస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని వారిపై పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు అక్రమంగా మద్యం నిల్వ ఉంచుకున్న అమ్మిన చట్టరిత్య నేరమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఎక్కడైన అక్రమంగా పేకాట నిర్వహించిన కోడి పందాలు నిర్వహించిన మద్యం విక్రయాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సూచించారు.

# వ్యక్తి అదృశ్యం..

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

వ్యక్తి అదృశ్యమైన ఘటన శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలిష్ స్టేషన్ పధిలోని భాస్కర్ పేటలో జరిగింది. సిఐ.మల్లికార్జున కథనం మేరకు వెంకటస్వామి(40) అనే వ్యక్తి తిరుమల దర్శనార్థం ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టి ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు సమాచారం అందిం చారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు.

# రాష్ట్ర బడ్జెట్ను సర్వనాశనం చేసిన సీఎం

**టీడీపీ సీనియర్ నాయకులు అమీర్ బాబు, లక్ష్మి రెడ్డి**

**కడప, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర బడ్జెట్ను సర్వనాశనం చేశారని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి విమర్శించారు. శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో 25వ డివిజన్ అన్నమయ్య సర్కిల్ నుంచి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మద్దతు ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల ధరలను సీఎం జగన్మోహన్ రెడ్డి పెంచేశారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అని ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని పేర్కొన్నారు. టిడిపి హామీలను జగన్ కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. మా నాయకులు చంద్రబాబు నాయుడు మినీ మహానాడులో ఇచ్చిన ఆరు వాగ్దానాలు ప్రజల మనసుల లో నిలిచిపోయాయన్నారు మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం గ్యాస్ వంటివి ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించినప్పటికీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయడం తెలుగుదేశం పార్టీ క్యాడర్లో మరింత జోష్ నింపిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, మైనార్టీ నాయకులు నాసర్ అలీ, ఇమ్రాన్ ,నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, రవి, శంకర్ మామిళ్ళ శివ, 25వ డివిజన్ ఇంచార్జి చంద్రమౌళి, గంధం లక్ష్మణుడు, చిప్పగిరి మీనాక్షి, స్వర్ణలత, అరుణ, మాధవి, అమరావతి, మల్లేశ్వరి నిర్మల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్




**సూళ్లూరుపేట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేట మున్సిపాలిటీ లోని పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు, సిఐటియు, మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సమ్మె ద్వారా వారి డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ అమలు చేయాలనీ,క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీసవేతనం 18500 ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలెవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమన పనికి సమాన వేతనం నినాదంతో ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెలో సీ.ఐ.టీ.యూ నేతలు సాంబశివయ్య, పద్మనాభయ్య,లక్ష్మయ్య, ప్రభాకర్, యూ.టీ.ఎఫ్ నేత చంద్రశేఖర్ తదితరులు పాల్గొని మద్దత్తు తెలియజేసారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కట్టిన చర్యలు తప్పవు
- గూడూరు వన్ టౌన్ సీఐ జి హజరత్ బాబు

**గూడూరు రూరల్, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

గూడూరు ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతూ అనుమతి మేరకు మాత్రమే వేడుకలు చేసుకోవాలని గూడూరు వన్ టౌన్ సీఐ జి హజరత్ బాబు తెలిపారు ఈ నెల 31 రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటలు వరకు మాత్రమే సంబరాలు చేసుకునేందుకు అనుమతి ఉందని స్పష్టం చేశారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వాహకులు లౌడ్‌స్పీకర్లు మ్యూజిక్ సిస్టమ్ వినియోగించేందుకు విధిగా సంబంధిత పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్యాలు సినిమాలు, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా జరుపుకోవాలని సూచించారు నూతన సంవత్సర వేడుకల్లో ప్రమాదకర విన్యాసాలు పేలుడు పదార్థాలు వినియోగించరాదని చెప్పారు అతిగా మద్యం సేవించి మితిమిరిన వేగంతో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు మహిళలు ఒంటరిగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లి వారిపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు నూ తన సంవత్సరం సందర్భంగా ఎవరైనా మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేసి జైలుకు పంపి స్తామన్నారు గూడూరు వన్ టౌన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తామని తెలిపారు రాత్రి 12 తర్వాత ఎవరూ కూడా రోడ్లపై కనబడరాదని ఆదేశించారు.



# శివయ్య సేవలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి





**శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఎస్.కె సింగ్ బగల్ కి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద మరియు తిరుపతి జిల్లా అధ్యక్షులు డా.చంద్రప్ప కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుకేతు సర్ప దోష పూజలు నిర్వహించుకొన్నారు.స్వామి అమ్మవార్ల దర్శించుకున్నా నంతరం వారికి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



**వెంకటగిరి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 18వ రోజుకు చేరింది ఈరోజు కూడా రిలే నిరాహార దీక్షలు వెంకటగిరి ఐసిడిఎస్ ఆఫీసు వద్ద నిర్వహించడం జరిగింది. సిఐటియు అనుబంధ సంఘమైనటువంటి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు అంగన్వాడీలకు సంఘీభావం తెలియజేశారు. ఏఐటీయూసీ నాయకులు శిబిరం దగ్గరకు వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఐసిడిఎస్ వెంకటగిరి ప్రాజెక్టు సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఏ మంజుల, ఎన్ స్వరూప రాణి, సుభాషిని లు మాట్లాడుతూ గత 18 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సమస్యలు పరిష్కారం చేయకపోవడం సరైంది కాదని అన్నారు. వేతనాలు పెంచలేము అని చెప్పడం దారుణం అన్నారు. వేతనాలు పెంచకపోతే అంగన్వాడీలు ఏమి తిని బతకాలని అన్నారు. రాజ్యాంగబద్ధంగా సమ్మె చేస్తూ ఉంటే బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు న్యాయమని అన్నారు. పౌర హక్కులకు భంగం వాటిల్లినప్పుడు నిరసన తెలియజేసే హక్కు సమ్మె చేసే హక్కు రాజ్యాంగంలో కల్పించడం జరిగిందని అన్నారు. బెదిరించడం మానుకొని అంగన్వాడీలకు వేతనాలు పెంచి ఇతర సమస్యల పరిష్కారం చేసి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జాన్ సిపిఐ నాయకులు శివకుమార్ బాలకృష్ణయ్య అంద సంగమైన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు కార్తీక్ ,రోజా రమణి తదితరులుమద్దతు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు 400 మంది పాల్గొన్నారు. ప్రాజెక్టు లీడర్లు సెక్టార్ లీడర్లు పాల్గొనడం జరిగింది.

# మెడకు ఉరితాళ్లు బబిగించుకుని నిరసన

- కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె




**వెంకటగిరి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

పర్మినెంట్ చేయాలంటూ, లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె శుక్రవారంకి నాలుగో రోజుకు చేరింది. మెడకు ఉరితాళ్ళు బిగించుకుని వినూత్న పద్ధతిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయకులు టి సుబ్బయ్య ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సీఎం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు.. కరోనా టైంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుడేమో పారిశుద్ధ్య కార్మికులు దేవుళ్ళని చెప్పారని అన్నారు. కానీ మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోతే ఏమి తిని బతకాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పర్మినెంట్ చేయాలని లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు.

# గుంతెండుతోంది.. గుక్కెడు నీరు అందించండి

- ఆరు నెలలుగా మంచినీరు సరఫరా లేక అయోమయ స్థితిలో చిన్న కుమ్మరి వీధి నివాసికులు
- వినతిపత్రం అందజేసి నీటి సరఫరా అందించాలని కోరిన నివాసికులు

**గూడూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



గూడూరు పట్టణమంతా అంతర్గత గ్యాస్ పైప్ లైన్లు కలెక్షన్ పేరుతో గూడూరు గుల్లగుల్ల చేసి మనిషినీరు అందించే పైపులైన్లను తీవ్రంగా దెబ్బతీశారని దీనివల్ల పట్టణంలో ఎన్నో చోట్ల మంచి నీటికి అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా లోని చిన్న కుమ్మరి వీధిలో దాదాపు ఆరు నెలలకు పైగా మంచినీరు సరఫరా అందక ఆ ప్రాంత నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగా పలుమార్లు ఎంతోమంది పురపాలక అధికారులకు తమ గోడు విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో గత పది రోజుల క్రితం చిన్న కుమార వీధి నివాసికులు కమిషనర్ కు వినతిపత్రం అందజేసి తమ సమస్యలు చెప్పుకొని మంచినీటి సరఫరా తమ ప్రాంతానికి అందించే విధంగా పైపు లను మరమత్తులు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. మార్లు పురపాలక ఇబ్బంది కూడా ఈ ప్రాంతానికి వచ్చి పలుచోట్ల మరమ్మత్తులు చేసిన ఏటువంటి ప్రయోజనం లేకపోవడంతో వెనుతిరిగారు.ఈ గ్యాస్ అంతర్గత పైపుల వల్ల పనికి నీతి సరఫరా వచ్చేందుకు ఎక్కడ మంచినీటి పైపులు దెబ్బతిన్నాయో ఎవరికి తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇందులో భాగంగా చిన్న కుమ్మర వీధి నివాస్కులు కమిషనర్ కార్యాలయం కి చేరుకొని తమ సమస్యలను ఆయనకి పూర్తిస్థాయిలో వివరించారు.ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసి మురళి మాట్లాడుతూ తమ ప్రాంతంలో ఎక్కువ శాతం వృద్ధులు,చిన్నపిల్లలు ఉన్నారని తమకు మంచినీటి సరఫరా అంది ఆరు నెలలు అయిందన్నారు. ఇప్పటివరకు ఒక చుక్క మంచినీరు కూడా ఈ ప్రాంతానికి రాకపోవడం ఎంతో బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యలను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో పైప్లైన్లు మరమ్మతులు జరిపించి మంచినీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు రంగబాబు మైలా పెంచలయ్య గూడూరు సందీప్, నల్లి బోయిన తేజో కిషన్ యాదవ్,పప్పు వీరేంద్ర తదితులున్నారు.

# రైల్వే ప్రయాణికుల ఆందోళన





**గూడూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

కేరళ నుండి విశాఖపట్నం వెళ్ళు స్పెషల్ ట్రైన్ లోని కొన్ని భోగిల్లో ఏసి పనిచేయకపోవడంతో గూడూరు రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికులు ఆందోళన దిగారు. కేరళ నుండి విశాఖపట్నం వెళ్ళు స్పెషల్ ట్రైన్లు గత రాత్రి ఏసీ బోగిలో ఏసీ పనిచేయకపోవడంతో ట్రైన్ సిబ్బంది రేణిగుంట వద్ద ఏసీని రిపేర్ చేయగా కొంచెం సేపే పనిచేసిన ఏసి తిరిగి పనిచేయకపోవడంతో గూడూరు రైల్వే స్టేషన్ వద్దకు రాగానే ప్రయాణికులు ట్రైన్ చైన్ లాగి రైలును నిలిపివేసిన ఆందోళనకు దిగారు. కొందరు రైల్వే సిబ్బంది దురుసుగా సమాధానం చెప్పడం ఏసీ లేకపోతే చచ్చిపోతారా అంటూ ప్రయాణికులతో అనడంతో ప్రయాణికులు తీవ్ర నిరసన చేపట్టారు దీంతో స్పెషల్ ట్రైన్ కొన్ని గంటలుగా గూడూరులోని నిలిచిపోయిఉంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఎమ్మెల్యే కాపులను మోసం చేశారంటూ వినుత కోట ఘాటు వ్యాఖ్యలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



పట్టణంలో అత్యధిక జనాభా ఉన్న కాపు, బలిజ నేతల మధ్య గత మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించిన కాపు ఉద్యమ నేత వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.ఇదే విషయమై జనసేన నియోజక వర్గ ఇంచార్జి వినుత కోత ఏ అర్హత లేని ఎమ్మెల్యే బియ్యపు మధు రెడ్డి కాపులను మోసం చేయడానికే వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారని సూటిగా ప్రశ్నించారు.ఎన్నికలు సమీపంలో వున్నందువల్లే మరోసారి కాపు,బలిజలను మోసం చేయడానికే వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే భజన బృందంలోని కొంత మంది బలిజ నేతలతో కలిసి చేశారని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.అంతే కాకుండా బలిజ కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి నాలుగన్నరేళ్లు గడుస్తున్నా ఎందుకు కాపు భవనం నిర్మించలేదో ఎమ్మెల్యే కాపులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించడం ,ఇకనైనా కాపు నేతలు కళ్లు తెరవాలని విజ్ఞప్తి చేయడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.మరి కాపు నేతలు వినుత కోట పిలుపుతో మేల్కొంటారో లేదో తెలియాల్సి వుంది. శ్రీకాళహస్తిలోని కాపు నేతలను నిజంగా ఎమ్మెల్యే మోసం చేశారా..? లేక కాపులను చేరదీసి వారి అభివృద్ధికి దోహదపడ్డారా..? సమాధానం కాపు నేతల నుంచి రావాల్సి వుంది.అయితే కాపు నేతలను ఎమ్మెల్యే మోసం చేసి వుంటే ఇతర రాజకీయ పార్టీల కంటే ఎక్కువగా వైసీపీలో ఎందుకు వున్నారో కాపు నేతలు స్పష్టం చేయాల్సి వుంది.జనసేన నియోజక వర్గ ఇంచార్జి వినుత కోట సంధించిన ప్రశ్నకు వైసీపీ కాపు నేతలు సమాధానం చెప్పాల్సి వుంది.అయితే కాపు సామాజిక వర్గంకు చెందిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి పదేళ్లు దాటుతున్నా కాపు నేతలు ఎందుకు జనసేనను కాదని వైసీపీలో చేరారో..? చేరుతున్నారో కూడా కాపు నేతలు దీటుగా సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది.అసలు వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ జరుగుతున్న సమయంలో మరో వర్గం కాపు నేతలు వేరే ప్రాంతంలో రంగా వర్ధంతి జరపడం రాజకీయకీయంగా చర్చలకు దారితీస్తోంది. మొత్తానికి శ్రీకాళహస్తి పట్టణంలో జనసేన నియోజక వర్గ ఇంచార్జి వినుత కోట ఎమ్మెల్యేకి,కాపు నేతలకు సంధించిన ప్రశ్నలు కాపుల్లో కాకరేపుతున్నాయనడంలో సందేహం లేదు.మరి వినుత ప్రశ్నలకు వైసీపీ కాపు నేతలు కళ్లు తెరుస్తారో లేదా తెలియాలంటే వైసీపీలో వున్న కాపు నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఉరి తాళ్లతో నిరసన తెలియజేసిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు



**గూడూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారానికి తిరుపతి జిల్లా గూడూరులో నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. సమ్మె లో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శిబిరంలో తలకు వురి తాళ్ళను బిగించుకొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మున్సిపల్ రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపీనాథ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నాలుగున్నర సంవత్సరాలు దాటిపోతున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం వైసిపి అసమర్థతకు నిదర్శనమని, కరోనాకాలంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఫ్రంట్ లైన్ వారియర్స్ అని అభినందించడం జరిగిందని, మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమానమైన ఇవ్వాలని ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు అధ్యక్షులు బి.వి. రమణయ్య, మున్సిపల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి.రమేష్, ధారా కోటేశ్వరరావు, (పి.పి) శ్రామిక మహిళా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బి.ప్రభావతి ఎం.సంపూర్ణమ్మ, కామేశ్వరరావు, ఎం.రమణయ్య, సుబ్రహ్మణ్యం, ఎం.రమేష్, అశోక్, గోపి,రోషన్, కిరణ్,పెంచలయ్య, ఈ. వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మస్తాన్ పట్టణ పలకరింపు కార్యక్రమం

**వెంకటగిరి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



పట్టణలో పలకరింపు ప్రారంభించి ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకు ముందుకు సాగుతున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ యువ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఆరవపాలెం మరియు చింతగుంటలో మన డాక్టర్ మస్తాన్ పట్టణ పలకరింపు కార్యక్రమం నిర్వహించి అనంతరం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అదేవిధంగా కీళ్ల నొప్పులు, కాళ్ల నిప్పులతో,నడుము నొప్పులతో బాధపడుతున్న వారిని చూసి ఉచిత మందులు పంపిణీ చేశారు. వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి వార్డు మొత్తం తిరిగి ప్రజలందరి ఆప్యాయతంగా పలకరించి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని చంద్రన్న ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోని గ్రామ ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించిన డాక్టర్ మస్తాన్ యాదవ్. మీ అందరికీ వెంకటగిరిలో ఎప్పుడు అందుబాటులో ఉంటాను. మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా నా కార్యాలయం దగ్గరికి రండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రానన్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసి వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
తిరుపతి

# అంగన్‌వాడీలకు వేతనాలు తక్షణమే పెంచాలి

- కోటలో అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన సిపిఎం జిల్లా అధ్యక్షులు
- సిపిఎం జిల్లా అధ్యక్షులు వందవాసి.నాగరాజు



**కోట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే వేతనాలు పెంచాలని సిపిఎం జిల్లా అధ్యక్షులు వందవాసి.నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గత 19 రోజులుగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం తెలిసిందే.అయితే ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఎం జిల్లా అధ్యక్షులు వందవాసి.నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ?1,3,000 మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు,మినీ వర్కర్లు డిసెంబరు 12 నుండి నిరవధిక సమ్మెలో ఉన్నారని గుర్తు చేశారు.అదేవిధంగా ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు, ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నామని గుర్తు చేశారు.అయితే ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుండి అంగనవాడి లకు వేతనాలు పెంచలేదని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని వాపోయారు.త్వరలో ఎర్రజెండా వచ్చే రోజులు వస్తాయని గుర్తు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కార్మికులందరికీ సిపిఎం, సిపిఐ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బెదిరిస్తే బెదిరింపులకు భయపడే పరిస్థితి అంగనవాడిలకు లేదని అన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న అంగన్వాడీల నిరసన కార్యక్రమాలును చూసి ప్రభుత్వానికి వణుకు పుట్టింది అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలన మార్చుకోవాలని తెలిపారు.చివరిగా రాష్ట్రంలో ఉండే లోపాలను గుర్తు చేస్తూ సిపిఎం జిల్లా అధ్యక్షులు వందవాసి. నాగరాజు ఓ పాటను పాడుతూ స్థానిక అంగన్వాడీల అందరిని ఆకట్టుకునే విధంగా ఉండడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడిలకు వేతనాలు పెంచే వరకు సిపిఎం,సిపిఐ పూర్తి మద్దతు ఉంటుందని అంగనవాడీలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా అధ్యక్షులు వందవాసి. నాగరాజు,సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముని రాజా,జిల్లా అంగన్వాడి కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, ఉపాధ్యక్షులు ముని కుమారి,యుటిఎఫ్ జనరల్ సెక్రటరీ టి.భాస్కరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తానయ్య,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ,సరోజిని, విజయమ్మ,తదితర అంగనవాడి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చారు. మాకు న్యాయం చేయండి

- సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ






**తిరుపతి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లో పనిచేస్తున్నటువంటి వివిధ విభాగాల్లోని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిసెంబర్ 16 నుండి 19వ తేదీ వరకు పెన్డౌన్ సహాయ నిరాకరణ మరియు 20వ తారీకు నుండి నిరవధిక సమ్మె చేస్తున్నాము ఇప్పటికీ పది రోజుల నుండి సమ్మె చేస్తున్నాము మా ప్రధానమైన డిమాండ్ ఉద్యోగ భద్రత రెగ్యులరైజేషన్ అన్ని విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న మాన్యశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మహా పాదయాత్రలో భాగంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పర్యటించినప్పుడు వారి నోటి కుండా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని ఉద్ఘాటించారు అదేవిధంగా అసెంబ్లీలోనూ కాంట్రాక్టు పేరు ఔట్సోర్సింగ్ వేరు కాదని మీరు వీరిని రెగ్యులర్ రైస్ చేయకపోతే మా ప్రభుత్వం వస్తే వెంటనే వీరందని రెగ్యులర్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పియున్నారు వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరం కాలం గడిచింది అయినప్పటికిని ఇప్పటివరకు రెగ్యులరైజ్ అనే ఉసే లేదు రాష్ట్రంలో దాదాపు 27 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు 20 సంవత్సరాల తర్వాత రోడ్డు బాట పట్టారు వీరందరి జీవితాలను బాగుపరిచే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము ఈరోజు తిరుపతి మున్సిపల్ కార్యాలయం దగ్గర సమ్మెలో ఉన్నప్పుడు తిరుపతి జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణా మరియు ప్రధానోపాధ్యాయులు ఆనంద కుమార్, రెడ్డి అప్ప రెడ్డి వారి బృందం ఎస్ఎస్సి ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు క్షేత్రస్థాయిలో వారి యొక్క సహాయ సహకారాలను అందజేస్తామని అదేవిధంగా మీ యొక్క ప్రధానమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ను రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా విద్యాశాఖ మంత్రి మరియు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి కి తెలియజేసి మీకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు తదుపరి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం కృష్ణ ప్రసాద్ దీక్షా శిబిరానికి ఇచ్చేసి మాకు వారి యొక్క సంపూర్ణ మద్దతుని తెలియజేశారు అదే విషయాన్ని మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు గారికి తెలియజేసి ఈ అంశాన్ని పార్లమెంట్లో కూడా చర్చించి సదరు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు కావున వారు విచ్చేసి మద్దతు పలికినందుకు సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ మరియు ఐక్య కార్యాచరణ సమితి తిరుపతి జిల్లా ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి టిక్కెట్టు బరిలో డీకే చైతన్య

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నుంచి జనసేన అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామికవేత్త డీకే ఆదికేశవులు మనమరాలు చైతన్య పోటీ చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఆమె ఆదికేసువులు కూతురు బిడ్డ ఆమె శ్రీకాళహస్తికి చెందిన డాక్టర్ ను వివాహమాడారు. ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదేండ్ల మనోహర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆమె పార్టీలో చేరారు. వారు కూడా చైతన్యను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తాను శ్రీకాళహస్తి నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేయాలన్న ఆకాంక్షను ఆమె ఈ సందర్భంగా వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇందుకు జనసేన నాయకులు కూడా సానుకూలంగా స్పందించి, ఆమె పేరును పరిశీలిస్తామని అన్నట్లు తెలుస్తుంది. ఆమె ఇటీవల చిత్తూరులోని బాలా త్రిపురసుందరి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు, బిసి నాయకుడు గురువారెడ్డి టికెట్ రేసులో ఉన్నారు. జనసేన తరఫున వినుత నియోజకవర్గ ఇన్చార్జిగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసి నిత్యం ప్రజలతో సంబంధాలను కలిగి ఉన్నారు. ప్రజా సమస్యలపై తనదైనశైలిలో పోరాడుతున్నారు. శ్రీకాళహస్తి నుంచి వినుత టిక్కెట్టును ఆశిస్తుండగా, ఊహించని విధంగా చైతన్య తరమీదికి వచ్చారు. అయితే తెలుగుదేశం, పార్టీ జనసేన పొత్తులో శ్రీకాళహస్తి సీటు ఏ పార్టీకి కేటాయిస్తారో వేచి చూడాల్సి ఉంది. జనసేనకు శ్రీకాళహస్తిని కేటాయిస్తే చైతన్య అభ్యర్థిని పరిశీలించే అవకాశం ఉంది. ఆమె బలిజ సామాజిక వర్గానికి చెందినవారు కాగా, భర్త కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు. ఆమె మామ గురవయ్య నాయుడు తెలుగుదేశం పార్టీలో చాలా కీలకంగా పనిచేశారు. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డితో కలిసి పార్టీ పటిష్టతకు, పార్టీ గెలుపుకు దోహదపడ్డారు.మరి శ్రీకాళహస్తి టికెట్టు ఎవరిని వారిస్తుందో..



# కోడి పందాల్లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

- ఒక కోడి,రెండు వేల ఇరవై నగదు స్వాధీనం

**కోట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని గోవిందపల్లి పాలెం సమీపంలో కోడిపందాలు ఆడుతుండగా కోట ఎస్సై పి.నాగ బాబు ఆకస్మికంగా కోడిపందా లపై దాడులు జరిపారు.ఈ దాడుల్లో చాకచక్యంగా ఇద్దరును అరెస్టు చేసి,ఒక కోడి ని,వారి నుండి 2020 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై నాగబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై నాగబాబు మాట్లాడుతూ మండలంలో కోడిపందాలు జరగకుండా నిఘా ఉంచుతామని తెలిపారు.ఒకవేళ చట్ట విరుద్ధంగా కోడిపందాలు జరిపితే చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# యువకులకు క్రీడా స్ఫూర్తి అవసరం

**బాలాయపల్లి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



యువకులకు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జయంపు గ్రామంలో ఆడుదాం ఆంధ్రకు కార్యక్రమంలో భాగంగా యువకులు వాలీబాల్, కోకో ఆటలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యంతో పాటు జ్ఞానం పెరుగుతుందన్నారు. దీంతో చదువుపై ఆసక్తి పెరిగే అవకాశం కూడా ఉందని తెలియజేశారు. క్రీడల వల్ల జ్ఞాపకశక్తి పెరిగి కాంపిటీటివ్ ఎగ్జామినేషన్లలో ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని చెప్పారు. ఆటలు ఆడటం వల్ల రోగాలు రావన్నారు. ప్రతిరోజు ఆటల ఆడటం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయిలో ఏపిఎం లతో సమీక్షా సమావేశం



**కోట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని స్థానిక వైయ స్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో స్థానిక ఏపిఎం సిహెచ్.రత్నయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో ఏపిఎంలతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వైయస్సార్ క్రాంతి పథకం ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం అందించే రుణాలను సకాలంలో తిరిగి బ్యాంకులో నగదును చెల్లించేలా మండలాల ఏపీఎం లు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అంతేకాకుండా స్త్రీ నిధి,ఉన్నతి,తదితర రుణాల బకాయిలు పై దృష్టి పెట్టాలన్నారు.అంతేకాకుండా రుణాలు మంజూరు చేసే విధానంలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక కోట ఏపిఎం సిహెచ్.రత్నయ్య, చిల్లకూరు ఏపీఎం గున్నయ్య,చిట్టమూరు ఏపీఎం ఉమాదేవి,గూడూరు ఏపీఎం బుజ్జమ్మ,స్థానిక సీసీలు భాస్కర్,శంకరయ్య, ప్రసాద్,కృష్ణమ్మ,ఈఓఏలు పాల్గొన్నారు.

# సబ్జెక్ట్ కాంప్లెక్స్‌లపై అవగాహన సదస్సు

**కోట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



కోటలోని జెట్టి బాలుర హైస్కూల్ నందు 120 మంది ఉపాధ్యాయులతో సబ్జెక్టు కాంప్లెక్స్ లపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక ఎంఈఓ ధారా మస్తానయ్య ఆధ్వర్యంలో సీనియర్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బైజూస్ ద్వారా ఇంగ్లీష్,సోషల్ సబ్జెక్టులపై వివరించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని 120 మంది టీచర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కోట మిడ్డే మీల్స్ నిర్వాహకుల ఆవేదన

**కోట, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్నం భోజనం పథకం మండల కార్యదర్శి ఈదూరు.లక్ష్మమ్మ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని మధ్యాహ్న భోజనం పథకం కార్యదర్శి,సభ్యులు స్థానిక ఎంఈఓ దారా మస్తానయ్య కు పలు సమస్యలుపై వినతి పత్రాన్ని అందజేయాలని రావడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విజయవాడలో జనవరి 5వ తేదీన అలంకార ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్న సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులందరూ అక్కడ పాల్గొంటారని అన్నారు.ఈ సందర్భంగా ఐదవ తేదీ విజయవాడకు వెళుతున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ముందస్తుగా తెలియజేస్తున్నామని అన్నారు.పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వస్తే పదివేల రూపాయలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని,ప్రమాద బీమా సౌకర్యం కల్పించి వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా ఉద్యోగ భద్రత కల్పించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథకం మండల కార్యదర్శి ఈదూరు.లక్ష్మమ్మ,సభ్యులు కుమారి.అనురాధ,షేక్ రమీజాభి,అంబటి.చెంగమ్మలు ఉన్నారు.

# మహిళలు అన్నిట్లో ముందు ఉండాలి

**బాలాయపల్లి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడదాం ఆంధ్రకు అనే కార్యక్రమంలో భాగంగా కోకో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషుల కంటే దీటుగా ఉండాలన్నారు. ఇక మహిళ 18 సంవత్సరాలు నిండిన అప్పట్నుంచి అనేక వ్యాధులతో సతమతలాడుతూ ఉంటారు ఆటలు ఆడటం వల్ల శరీరానికి వ్యాయామం కలిగి ఆరోగ్యంగా ఉంటూ అన్ని పనుల్లో చురుగ్గా ఉంటారని చెప్పారు. అంతేకాకుండా ఒక కుటుంబంలో మహిళకి బాగా లేకుండా వస్తే ఆ రెండు మూడు రోజులు అస్తవ్యస్తంగా ఉంటుందని తెలియజేశారు. మహిళ లేకపోతే దేశమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తిరుచ్చి పై ఊరేగిన అలిమేలుమంగమ్మ

**తిరుచానూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్,ఏవిఎస్వో శైలేంద్ర బాబు, ఏఈవో రమేష్, ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్,ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, విఐ రామ్మోహన్, ఇన్స్పెక్టర్లు గణేష్, సుభాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మరదవాడ, పాండూరు సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు

**వరదయ్యపాలెం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

వరదయ్యపాలెం మండలం మరదవాడ సచివాలయ పరిధిలో కోలాహలంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ సాకమూరి లైలమ్మ కుమారుడు సాకమూరి కుమార్ సంయుక్తంగా ఆడుదాం ఆంధ్ర క్రీడాలో క్రికెట్ కబాడీ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,స్థానిక ఎంపీటీసీ హేమలత భర్త,వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో అంతర్గతంగా యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత క్రీడాకారులపై ఉన్నట్టు తెలిపారు.గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.సచివాలయ స్థాయి నుంచి,మండల,నియోజకవర్గం,జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు ఆటల పోటీలు జరుగుతుందన్నారు.గ్రామీణ క్రీడాకారులు కూడా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వారి సత్తాను సాటి మండలానికి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ క్రీడలో క్రికెట్ లో మరదవాడ జట్టు గెలుపొందింది.కబడ్డీలో అంబూరు,వాలీబాల్ లో ఆంబూరు గెలుపొందాయి.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,శివ యాదవ్,మురళి రెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.పాండూరు లో పాండూరు సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,సర్పంచ్ కవిత కిష్టయ్య,ఎంపీటీసీ అంకమ్మ చిన్నెయ్య,వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు,పంచాయతీ కార్యదర్శి తిరుమల,సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.







# అభివృద్ధి చేస్తున్నారు..!

- జగనన్న ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నాం
- గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలకరింపు

**తిరుపతి రూరల్, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



"కష్టం వస్తే అండగా నిలవడం.. అడగకుండానే అన్నీ ఇవ్వడం.. అడిగిన వెంటనే అభివృద్ధి పనులు చేయడం.. ఒక్క చెవిరెడ్డి కుటుంబానికే సాధ్యం.. ఏ నాయకుని నుంచి అయినా ఇంతకన్నా ఏమి కోరుతాం.. జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలతో తాము ఎంతో సంతోషంగా వున్నాం.. మీ బిడ్డను మా ఇంటి బిడ్డగా ఆదరిస్తాం.." అంటూ ముండ్లపూడి పంచాయతీ వాసులు చెవిరెడ్డి లక్ష్మీ పట్ల తమ ఆత్మీయతను పంచుకున్నారు.తిరుపతి రూరల్ మండలం ముండ్లపూడి పంచాయతీలో చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపలో హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు నుదుటన బొట్టు పెట్టి ఎంతో ఆప్యాయంగా పలకరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మోహిత్ రెడ్డిని ఆదరించాలని చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేసిన వెంటనే అయ్యో తప్పకుండా గెలిపిస్తామని, చెవిరెడ్డి చేసిన మేలును మరచిబోమని మాట ఇచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సహకారంతో గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు తమ ఆనందాన్ని చెవిరెడ్డి లక్ష్మీతో పంచుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పనులు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక్క జగనన్నకు మాత్రమే ఉందన్నారు. అంతకు ముందు గ్రామంలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆదరించాలని కోరారు. గ్రామ శివార్లలో ఆమెకు గుమ్మడి కాయలతో దిష్టి తీసి తమ అభిమానం చాటుకున్నారు.

# టీడీపీ యువనేత పులివర్తి వినీల్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 15 కుటుంబాలు

- 2024లో పులివర్తి నాని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి
- "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం
- యువ నాయకుడు పులివర్తి వినీల్

**చిన్నగొట్టుగల్లు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, చిన్నగొట్టుగల్లు మండలం, లో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం ఎగవూరు పంచాయతీ ఈదలచెరువుపల్లిలో నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వినీల్ కు టిడిపి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులు బట్టి ఘన స్వాగతం పలికారు. యువత టపాకాయలు కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి నానికి జై అంటూ నినాదాలు చేశారు. పులివర్తి వినీల్ ఇంటి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, 2024 ఎన్నికలలో పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో భాగంగా చిన్నగొట్టిగల్లు మండలం, ఎగవూరు పంచాయితీ నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ సానుభూతిపరులు టీడీపీ యువనేత పులివర్తి వినీల్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో, నియోజకవర్గ అభివృద్ధి పులివర్తి నానితోనే సాధ్యమన్న వైసీపీ సానుభూతిపరులు 2024 ఎన్నికలలో పులివర్తి నాని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రజల చేతుల్లో ఉందని ఒక్క అవకాశంతో 25 సంవత్సరాల చరిత్రను తిరగరాసి అందరూ చెప్పుకునే విధంగా అభివృద్ధి చేద్దామని వినీల్ పిలుపునిచ్చారు. పంచాయతీలోని పలు సమస్యలను పులివర్తి వినిల్ కు వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, పంచాయతీ సమస్యలను గెలిచిన నెలల లోపు పరిష్కరిస్తామని వినీల్ తెలిపారు. పులివర్తి వినీల్ ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ... ఆత్మీయ పలకరింపుతో కరపత్రాలు పంచుతూ సమస్యలను తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు చేతికి అందేలా ఉన్నాయి









- ప్రమాదం పొంచి ఉంది : చర్యలు చేపట్టండి

**వరదయ్యపాలెం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

వరదయ్యపాలెం మండలం,కడూరు సచివాలయం పరిధిలోని,కలత్తూరు ఎస్టీ కాలనీ నందు విద్యుత్ తీగలు చేతికి అందేలా, ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఎస్టీ కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.దీనిపై గురువారం సాయంత్రం రాయలసీమ న్యూస్ ప్రతినిధి మాయారి మహేష్, వరదయ్యపాలెం మండల విద్యుత్ శాఖా ఏఈ శివప్రసాద్ కు సమాచారం అందించినట్టు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంగా విద్యుత్ స్థంబాలు వేసినట్టు గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు.వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయాలని ఎస్టీ కాలనీ ప్రజలు తెలిపారు.

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

- ఎంపీ కి ధన్యవాదములు తెలిపిన బీసీ కాలనీ వాసులు





**వరదయ్యపాలెం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

వరదయ్యపాలెం మండలం,పాండూరు సచివాలయం పరిధిలోని, బీసీ కాలనీ (ముత్తరాశి పాలెం) నందు మండల వైవీపీ కన్వీనర్ ఎన్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణంను చేపట్టారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నిధులతో 200 మీటర్లు పొడవు,10 లక్షలు రూపాయలు వెచ్చించి,ఎన్నో సంవత్సరాలనుండి ఎదురు చూస్తున్న సీసీ రోడ్డు వేసి పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా పాండూరు బీసీ కాలనీ వాసులు,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,తిరుపతి ఎంపీ ఎం గురుమూర్తి,స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు,స్థానిక, మండల నాయకులకు,ధన్యవాదములు తెలిపారు.

# "చెవిరెడ్డి" ఇలాకాలో... గంజాయి బ్యాచ్ తడాఖా...!!

- పెంచి పోషిస్తున్న పాలకులు...!!
- గత 50 ఏళ్ల చరిత్రలో ఇటువంటి పాలన, పరిపాలన చూడలేదు...!!
- విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంది...!!
- మత్తుకు బానిసలు కాకుండా చూడండి...!!
- టీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి" కి స్థానికులు వినతి...

**చంద్రగిరి, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



చంద్రగిరి మండలం, చంద్రగిరి పట్టణంలో శుక్రవారం ఇంటి ఇంటికి చంద్రగిరి పట్టణం, జమండ్ల వీధిలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డికి టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి సుధారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రగిరి పట్టణంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలాకాలో గంజాయికి అడ్డగా మారిందని, విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని, యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు చస్తారనుకుంటే... షాపుల పై దాడి, ధ్వంసం చేయడం, రోడ్డుపై కొట్టుకోవడం వంటి పనులు చేస్తున్నారని తల్లిదండ్రులు, స్థానికులు పులివర్తి సుధారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 25 సంవత్సరాలు అవుతుందని, గత 50 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇంటి ఇంటికి వెళ్ళినప్పుడు భయపడుతూ ఇంటిలోకి పిలిచి వారి సమస్యలను చెప్పుకుంటున్నారని, ప్రజలు సంతోషంగా ఉంటేనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని, ప్రజలు తెలిపిన ప్రతి సమస్యకు సమాధానం చెబుతామని, అందుకుగాను 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దశ దిశ మార్చగలిగిన శక్తి పులివర్తి నానికి మాత్రమే ఉందని ఒక్క అవకాశం ఇచ్చి నానిని గెలిపించాలని పులివర్తి సుధా రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అటానమస్ ఎలక్ట్రికల్ వాహనాలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడతాయి !






**భీమవరం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రైతులకు అన్ని రకాలుగా ఉపయోగపడే విధంగా అటానమస్ ఎలక్ట్రికల్ వాహనాన్ని బోషణ్ మోటార్స్ రూపొందించినట్లు ఆ సంస్థ ఇంజనీరింగ్ ఆపరేషన్ హెడ్ సూరి భూపతి రాజు పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అటానమస్ ఎలక్ట్రికల్ వాహనం రైతాంగానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది, వాహనం పనితీరు అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బోషణ్ మోటార్స్ కు చెందిన సూరి భూపతి రాజు మాట్లాడుతూ ఆండ్రాయిడ్ ఫోన్ సహాయంతో నిర్దేశిత మార్గంలో వాహనం డ్రైవర్ లేకుండానే వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి మళ్లీ వెనుకకు తిరిగి వస్తుందని పేర్కొన్నారు. బ్యాటరీస్ చార్జింగ్ కూడా సోలార్ సిస్టంతో చార్జింగ్ చేయవచ్చునని అన్నారు. ఇంజనీరింగ్ రంగంలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ అన్ని విభాగాలు కలిపి అల్గారిథమ్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీస్ తో ఈ వాహన రూపొందింది అని పేర్కొన్నారు అందువల్లే ఇంజనీరింగ్ విద్యార్థులకు వాహనం పనితీరును స్వయంగా చూపించేందుకు వచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన వాహనాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు పంపిస్తున్నట్లు వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ వికషిత సంకల్ప యాత్రలో 2047 నాటికి భారతదేశం అన్ని రంగాల్లోనూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని చెబుతున్నారని ఇటువంటి పరిశోధనలు అందుకు ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి కనబర్చేందుకు ఇటువంటి వర్క్ షాప్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, ట్రిబుల్ ఈ విభాగం హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ, బోషణ్ మోటార్స్ హెడ్ ఆఫ్ రోబోటిక్స్ వైస్ ప్రెసిడెంట్ జయ శ్రీధరన్, కళాశాల కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ జి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలు సమ్మెకు మైనార్టీ బీసీ సంఘంతరపున సంఘీభావం



**రామచంద్రపురం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

తమ న్యాయ మైన డిమాండ్ల కోసం 18 రోజులు గా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు రామచంద్రపురం మైనార్టీ బీసీ సంఘం సభ్యులు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా నియోజకవర్గ మైనార్టీ సంఘం అధ్యక్షులుతో పాటు పలం పార్టీలలో ఉన్న మైనార్టీ బీసీలు సైతం శిబిరం వద్దకు వెళ్లి తమసంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ న్యాయ మైన డిమాడ్లు నెరవేర్చ మని కోరుతున్న అంగన్వాడీల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిస్కరించాలని కోరారు. అయితే ప్రభుత్వం పై వత్తిడి తెచ్చే విధంగా అంగన్వాడీలు రామచంద్రపురం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ధర్నా చేస్తున్నప్పటికీ వారి డిమాండ్లను నెరవేర్చని కారణంగా వారి దీక్షకు నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం తరుపున వారికి సంఘీభావం తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానీల వీర భద్రరావు, పోతాబత్తుల విజయ్ కుమార్, కణితి రాంబాబు, గానాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అరెస్టులు కాదు సమస్యలు పరిష్కరించండి



**భీమవరం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి .జిల్లాలో కాలుష్యం,రైతులు, కౌలురైతులకు నష్టపరిహారం, రోడ్లు-కంపోస్టు యార్డులు, దళితులస్మశాన, అంగన్‌వాడి, ఆశ వీఆర్ఏ , ఎస్ ఎస్ ఏ, మున్సిపల్ కార్మికులు,ఉపాధ్యాయుల ఇతర సమస్యలు పరిష్కరించాలని సిపిఎం కార్యాలయంలో ప్లకార్డుతో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాంశుక్రవారం నిరసన తెలిపారు. భీమవరంలో ముఖ్యమంత్రి పర్యట సందర్భంగా సిపిఎం, సిఐటియు, ఇతర ప్రజా ఉద్యమ సంఘం నాయకులను అరెస్ట్ చేయడం సబబు కాదన్నారు.

# విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో వేలియంట్ - 2023 జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఆవిష్కరణ మహోత్సవం

**భీమవరం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

డాక్టర్ బి వి రాజు ఫౌండేషన్ మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో శుక్రవారం వేలియంట్ - 2కె 23 రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ ప్రారంభమైందని కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దశిక సూర్యనారాయణ తెలియజేశారు. ఈ టెక్ ఫెస్ట్ కి ముఖ్య అతిథి గా విచ్చేసిన క్లియర్ ట్రయిల్ టెక్నాలజీస్, వైస్ ప్రసిడెంట్ అఫ్ ఇంజనీరింగ్ గారపాటి ప్రభు చరణ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి టెక్ ఫెస్ట్ విద్యార్థుల యొక్క మేధో సంపత్తి పెంపొందించుకొనుటకు ఎంతగానో ఉపయోగ పడుతుం దన్నారు. జీవితంలో ఉన్నతస్థాయిచేరుకొనుటకు భాష ఒక ప్రతిభంధకం కాదు అని అంటూ తననే ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా విష్ణు విద్యాసంస్థలలో నెలకొల్పిన వివిధ రకాల సాంకేతిక సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలలో అరుదుగా ఉంటాయని విద్యార్థులు వీటిని వినియోగించుకుని కంటిన్యూస్ లెర్నింగ్ మరియు సెల్ఫ్ లెర్నింగ్ ద్వారా ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. లేటెస్ట్ టెక్నాలజీస్ అయిన ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్, చాట్ జిపిటి మరియు మెషిన్ లెర్నింగ్ వంటి సాంకేతిక అంశాలను ఉపయోగించి నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు పురోగమించాలని ఆకాంక్షించారు. వైఫల్యాలు ఆవిష్కరణలో భాగంగా పేర్కొంటూ సరైన ప్రణాళికతో సమస్యలకు పరిష్కారం కనుగొంటూ ఎంట్రప్రెన్యూర్ గా ఎదగవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దశిక సూర్యనారాయణ మాట్లాడుతూ భారత కేంద్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హేకతాన్ నోడల్ సెంటర్ లలో ఒకటైన లక్ష్మీనారాయణ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, భోపాల్ నందు 19-23 డిసెంబర్ 2023 లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హేకతాన్-2023 నందు హార్డ్ వేర్ విభాగంలో డ్రోన్స్ అండ్ రోబోటిక్స్(పి ఎస్ 1475) లో మొదటి స్థానంలో నిలిచి 50 వేల రూపాయల నగదు బహుమతి పొందిందని డైరెక్టర్ %ఁ% ప్రిన్సిపాల్ డాక్టర్ దశిక సూర్యనారాయణ గర్వంగా తెలియజేశారు. ఈ "వేలియంట్ - 2కె 23" నందు మన రాష్ట్రం నుండి సుమారు 1109 మంది విద్యార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుండి సుమారు 904 మంది విద్యార్థులు మొత్తంగా 2013 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఐటీ, ఎన్ ఐ టి, ఐఐఐటీ, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ యూనివర్సిటీలు మొదలగు ప్రముఖ కళాశాలల నుండి విద్యార్థులు ఈ టెక్ ఫెస్ట్ లో పాల్గొనుటకు ఎంతో ఆసక్తితోవిచ్చేసారని తెలియజేశారు. తమ కళాశాల రాష్ట్రంలో ప్లేసెమెంట్స్ లో మూడవ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఏ కార్యక్రమంలోనైనా హాబీ తో మరియు అభిరుచి తో పాల్గొనాలని అన్నారు. టెక్ ఫెస్ట్ కన్వీనర్ శ్రీ. ఆర్ శ్రీనివాస రాజు మాట్లాడుతూ వేలియంట్ -2కె 23 నందు ఉత్సాహంగా పాల్గొనుటకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థిలను అభినందిస్తూ టెక్ ఫెస్ట్ వివరాలను తెలియజేస్తూ, ఈ టెక్ ఫెస్ట్ కు స్కూల్ అఫ్ కంప్యూటింగ్ విభాగంలో 1183 మంది, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగంలో 225 మంది, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ విభాగంలో 311 మంది, మెకానికల్ విభాగంలో 217 మంది, సివిల్ విభాగంలో 77 మంది పాల్గొన్నారని తెలియజేశారు. ఈ టెక్ ఫెస్ట్ లో "డ్రోన్ వోయజ్", "రోబో సాకర్", "ప్రాజెక్ట్ ఎక్స్పో" , "ల్యాబ్ వ్యూ విజ్", "ఫాక్స్ హంట్", "సర్క్యూట్ డీబగ్గింగ్ అండ్ బ్లాక్ బాక్స్", "టచ్-ట్రెండ్స్", "క్రాక్ అల్గోరిథమ్స్", "పోస్టర్ ప్రెసెంటేషన్" , "డేటా డైనమో-డాటాతోన్", "డీబగ్ డెర్బీ", "క్లూ చసేర్సల్", "హాసికతోన్", "కోడ్ హార్మొనీ", "ఐ ఓ టి ప్రోటోతోన్", "బైట్ బస్టర్స్ క్విజ్", "వెబ్వేవ్ మాస్టరీ", "జెనెరేటివ్ ఏ. ఐ", "బ్రాండ్ యూర్సెల్ఫ్", "జంబుల్ కోడ్" , "టెక్ లీడ్", "ఐడీతోన్", "మాట్రిక్స్","రిస్టోర్", "ఫిక్సుకేర్", "టెక్-మోడీ", "క్విజ్", "డుంజెన్స్ అండ్ డ్రాగన్స్", "జి ఈ ఓ -వాల్", "అన్వేషణ", "సి ఏ డి-మేనియా", "సేతు నిర్మాణ్", "ఆర్చ్ మని", "ప్రాజెక్ట్ ఎక్స్పో", "సోలుషన్స్ ఫర్ గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ చల్లెన్జ్స్", "గ్రూప్ డిస్కషన్", "సీఎంసీ ఎక్స్పో", "పి పి టి న సీఎంసీ అండ్ టెక్నాలజీ", "మాథెమాటిక్స్ త్రు ఇంజనీర్స్ అయిస్", "నవరస నటన సార్వాభౌమ్మ", "ప్రశ్న చ ఉత్తర చ", "ఏ-బైసికల్ డిజైన్ కాంపిటీషన్", "ప్రాజెక్ట్ ఎక్స్పో" , "మెటాల్లోగ్రఫీ", "ఆటోమొబైల్ డిజైనతోం", "బ్రహ్మ", "విష్ణు రోబో రేస్", "మెచ్చుని", "టేకింగ్ టైటాన్స్", "స్లో బైక్ రేస్", "కల్చరల్ ఈవెంట్స్", "గేమ్స్ మరియు స్పోర్ట్స్" మొదలగు ఈవెంట్స్ లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేలియంట్ -2కె 23 సావెనీర్ ఆవిష్కరించారు. ఈ వేలియంట్ -2కె 23 మహోత్సవానికి, కన్వీనర్ ఆర్ శ్రీనివాస రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెషర్ కె. శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేశారు.



# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భీమవరంలో పర్యటన




**భీమవరం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భీమవరం పర్యటనలో భాగంగా జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు "లూథరన్ హై స్కూల్" ఆవరణ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు శుక్రవారం ఉదయం10.40 గంటలకు చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఉప ముఖ్యమంత్రి & దేవాదాయ శాఖ మంత్రి. కొట్టు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రోడ్లు & భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎం. నాగార్జున, పౌర సరఫరాలు & వినియోగదారుల వ్యవహారాల మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు, హోం వ్యవహారాలు, జైలు, అగ్నిమాపక సేవలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి డా తానేటి వనిత, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ యూ. రవి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, శాసన సభ్యులు నరసాపురం ముదునూరి నాగ రాజా వర ప్రసాద రాజు, భీమవరం ఘంటా శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎంపి & రీజినల్ కోఆర్డినేటర్ పీవీ మిధున్ రెడ్డి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం, కావూరు శ్రీనివాస్, వంకా రవీంద్ర నాథ్, శాసన సభ్యులు ఆచంట చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, ఉంగుటూరు పుప్పాల శ్రీనివాస రావు (వాసు బాబు) , దెందులూరు కోటారు అబ్బయ్య చౌదరి, గోపాలపురం తలారి వెంకట్రావు , ఏపి క్రిస్టెన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ మేడిది జాన్సన్, నరసాపురం మునిసిపల్ ఛైర్ పర్సన్ .బి.శ్రీ వెంకట రమణ, మున్సిపల్ ఛైర్ పర్సన్, ఆకివీడు జె.హైమావతి, ఛైర్మన్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ ) పీవీఎల్ నరసింహరాజు, జిల్లా సహకార మార్కెటింగ్ ఛైర్మన్ (డీసీఎంస్) వేంద్ర వెంకట స్వామి, ఎంపీపీ, భీమవరం పెరిచేర్ల నరసింహ రాజు, జెడ్పీ టిసి కాండ్రేగులు నరసింహారావు, వివిధ కార్పొరేషన్ల, సంస్థల ఛైర్మన్లు , డైరెక్టర్లు, అధ్యక్షులు , ఉపాధ్యక్షులు, సభ్యులు , ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గ ఇంచార్జిలు, అధికారులు తదితరులు ఉన్నారు. అనంతరం సభాస్థలి కి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

# సీఎం జగన్ ఆత్మీయ పలకరింపు

**భీమవరం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భీమవరం పర్యటనలో భాగంగా జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం "లూథరన్ హై స్కూల్" ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం ప్రజల నుంచి స్పందన అర్జీలను స్వీకరించారు. తదుపరి స్థానిక ప్రజా ప్రతినిధులను కలిసి వారితో సుదీర్ఘంగా ఆత్మీయ పలకరింపు, కరచాలనం చేస్తూ వారిలో నూతనోత్సవాన్ని నింపారు. అంతకు ముందు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కి సాయంత్రం 4.06 నిమిషాలకు హెలిప్యాడ్ వద్ద ఘనంగా వీడ్కోలు పలికారు. సిఎం కు వీడ్కోలు పలికిన వారిలో ఉప ముఖ్యమంత్రి & దేవాదాయ శాఖ మంత్రి. కొట్టు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎం. నాగార్జున, పౌర సరఫరాలు & వినియోగదారుల వ్యవహారాల మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు, హోం వ్యవహారాలు, జైలు, అగ్నిమాపక సేవలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి డా తానేటి వనిత, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ యూ. రవి ప్రకాష్, తదితరులు ఉన్నారు.

# మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

**భీమవరం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో మంత్రి కొట్టు సత్యనారాయణకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.. ఆలయ సహాయ కమిషనర్,కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ శేషవస్త్రం ఫోటో అందచేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు మరియు ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి మరియు పశ్చిమగోదావరి జిల్లా (డిఈఓ) సుబ్బారావు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజర్‌పై ప్రజాప్రతినిధులు ఆగ్రహం

- అధికారులకు విధుల పట్ల చిత్తశుద్ధి కరువు
- అధికారుల గైర్హాజర్ పై ఐటిడిఎ పిఓ కి ఫిర్యాదు

**చింతూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

మండల సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ కావడం పై ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాలలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి దోహదపడే ఏకైక వేదిక మండల సర్వసభ్య సమావేశం.శుక్రవారం చింతూరు ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహణకు ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు సమయానికి హాజరైనప్పటికీ,పలు శాఖల అధికారులు మాత్రం చుట్టం చూపుగా వచ్చినట్లు వచ్చారని ప్రజాప్రతినిధులు ఎద్దేవా చేశారు.కొన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాకుండా క్రింద స్థాయి ఉద్యోగులను పంపించడం ఏమిటని ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు.అలాగే చాలామంది అధికారులు ఈ సమావేశానికి గైర్హాజర్ అవ్వడం జరిగింది.దీంతో సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు అధికారుల గైర్హాజర్ పై మండిపడ్డారు. విధులు పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి దీనిని బట్టి అర్థమవుతుందని ఎంపీపీ అమల,వైస్ ఎంపీపీ సుధాకర్(చిన్ని) విమర్శించారు.అధికారులు లేని ఈ సర్వసభ్య సమావేశం మాకెందుకు అని సమావేశం నుంచి ప్రజా ప్రతినిధులు బయటకు వచ్చేశారు.అక్కడ నుండి ఐటిడిఎ కార్యాలయానికి వెళ్లి పిఓ చైతన్యను కలిసి అధికారుల గైర్హాజర్ పై ఫిర్యాదు చేశారు.సమావేశానికి హాజరుకాని అధికారులకు, సమావేశానికి ఎందుకు హాజరు కాలేదు వివరణ అడిగి వారిపై చర్యలు తీసుకుంటామని ప్రజాప్రతినిధులకు పిఓ చైతన్య తెలిపారు.



# ప్రపంచ దేశాల్లో ఒకటిగా నిలుస్తున్న భారత్





- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కొనియాడిన నియోజకవర్గ ఇన్చార్జ్
- కదిరి వెంకట రంగారావు

**ఉదయగిరి/వరికుంటపాడు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలో వరికుంటపాడు పంచాయతీ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి, యువ మోర్చా నాయకులు వెంకటాద్రి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు. ముందుగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార రథం ద్వారా ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అలాగే దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నటువంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చిత్రీకరణ ద్వారా ప్రజలకు అధికారులకు అందరికీ తెలియపరచడం జరిగింది. అనంతరం అధికారులు నాయకులు స్థానిక ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలు మైనారిటీలకు ఆర్థిక పురోగతిని పెంపొందిస్తున్నారు అని అన్నారు. అంతేకాకుండా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రపంచ దేశాల్లో ఒకటిగా నిలుస్తుంది అని కొనియాడారు. దేశం ఆర్థిక పురోగతి సాధించడమే కాకుండా మేక్ ఇన్ ఇండియా మేడిన్ ఇండియా అనే నినాదంతో నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేయడమే కాకుండా బుల్లెట్ ట్రైన్స్, విమానయానం అభివృద్ధి, విద్యుత్ సంస్కరణ ద్వారా 24 గంటలు విద్యుత్ సౌకర్యం కల్పించడం, అలాగే ప్రపంచంలో ఏ దేశంలో అయినా విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ ఆ యొక్క విపత్కర పరిస్థితులకు అనుగుణంగా సహాయ సహకారాలు అందిస్తూ భారతదేశం తలమానికంగా ఉందని తెలిపారు. సాంకేతిక విప్లవం అభివృద్ధి పరచడమే కాకుండా, రక్షణ రంగంలోనూ ప్రపంచ దేశాలకు సహాయ సహకారాలు అందించే విధంగా తీర్చిదిద్దారని తెలిపారు. విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, విమానయాన అభివృద్ధి, బుల్లెట్ ట్రైన్లు, అనేక కేంద్ర సంస్థలు ఏర్పాటు చేయడం, రైతులకు పంటల భీమా, కిసాన్ సామాన్ నిధి, వంటింటి మహిళలకు ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించడం, పాడి పరిశ్రమకు రాయితీపై రుణాలు అందించడం, గొర్రెలు మేకలు పరిశ్రమలకు ఏర్పాటుకు రాయితీపై రుణాలు అందించడం, చేతివృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం, దేశంలోనే ప్రజలు అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య చికిత్స బీమా కార్డ్ అందించడం, కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు నియంత్రించడమే కాకుండా కరోనా లాంటి వ్యాధిని నివారించుటకు వ్యాక్సిన్ అందించిన దేశం ఒకటిగా నిలిచిందని తెలిపారు. ఇలా అన్ని విధాలుగా దేశాన్ని అభివృద్ధి పరుస్తూ దేశ ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ ప్రపంచ దేశాలు సైతం భారతదేశం వైపు చూసే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ భారత కీర్తి ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో తీసుకువచ్చారని అన్నారు. అనంతరం జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు పరంధామ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కాకుండా భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ భారత్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ స్థాయికి తీసుకొని వెళ్ళిన నేత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ఆయన నాయకత్వంలో గత తొమ్మిదేళ్లలో దేశం పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, సాంకేతికంగా, రవాణా రంగంగా, ఇలా అన్ని రంగాల్లో విప్లవంతమైన మార్పులు తీసుకొని వచ్చి దేశ ప్రజలకు అందిస్తున్నటువంటి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకోసం నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా ప్రజల ఆర్థిక పురోగతి చెందటమే కాకుండా భారతీయ జనతా పార్టీ ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వంలో అందిస్తున్నటువంటి అనేక కార్యక్రమాల ద్వారా ఆకర్షితులై రాష్ట్రంలోనూ బిజెపి నాయకత్వాన్ని బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తద్వారా రాష్ట్రంలోనూ మరియు నియోజకవర్గంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడిద్దని అన్నారు. అనంతను స్థానిక గ్రామ ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించడం, ఉజ్వల యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు నూతనగ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగింది. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి కదిరి వెంకట రంగారావు చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అంతేకాకుండా గత తొమ్మిదేళు ్లగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి ప్రజలకు అందించినటువంటి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దిలీప్ కుమార్ అన్ని శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కొండరెడ్ల అభ్యున్నతికి కృషి.. ఐటిడిఏ పీవో చైతన్య

**చింతూరు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**



ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కొండరెడ్ల కుటుంబాల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని చింతూరు ఐటిడిఎ పిఓ చైతన్య అన్నారు. చింతూరు ఐటిడిఎ కార్యాలయం నందు పిఓ చైతన్య శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ఉద్దేశాన్ని వివరించారు. కొండరెడ్డి కుటుంబాలు ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి విస్తృత శ్రేణి అవసరమైన సేవలను వారికి అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా 11 అంశాలలో కొండరెడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొండరెడ్ల కుటుంబాలకు ప్రధానంగా పక్కా గృహాలు, కనెక్టింగ్ రోడ్లు, మంచినీటి సరఫరా, వృత్తి విద్య నైపుణ్యం తదితర సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కొండరెడ్లగ్రామాలలో గ్రామసభ ఏర్పాటు చేసి ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్, కుల ధ్రువీకరణ పత్రం, జాబ్ కార్డ్స్ లేని వారితో దరఖాస్తు చేపించి అక్కడికక్కడే వెరిఫికేషన్ చేసి వారికి ఆఫ్ లైన్ సర్టిఫికెట్స్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సర్టిఫికెట్స్ ద్వారా త్వరితగతిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చని పిఓ చైతన్య అన్నారు. ఈ ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వం కొండరెడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కొండరెడ్డి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీవో చైతన్య పిలుపునిచ్చారు.

## పేదలను ఆదరించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

- ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీ చైర్పర్సన్ డాక్టర్ గ్లోరీ



**మర్రిపాడు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

పేదలను ఆదరించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీ చైర్పర్సన్ డాక్టర్ గ్లోరీ అన్నారు. శుక్రవారం మర్రిపాడు మండలం, కదిరినాయుడు పల్లి లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ కొత్త సంవత్సర సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలను అందించేందుకు తమ సంస్థ నిర్ణయించిందని ఆమె అన్నారు. పండగ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆదరించేందుకు దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు పండగ అనేది ప్రతి ఒక్కరి ఇంట్లో జరగాలని ఆమె కోరారు .సమాజంలో విద్య వైద్యము ఆహారము ప్రతి ఒక్కరికి అందిన రోజే నిజమైన శాంతి అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా చీరల పంపిణీతోపాటు ప్రతి ఒక్కరికి కేక్ పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఏ జయప్రకాష్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ గడ్డం హనుక్, సిరి. మనోజ విజయలక్ష్మి. విమల తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి జగనన్న పెద్దపీట

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- నియోజకవర్గంలో 4647 మంది విద్యార్థులకు విద్యాదీవెన



**సంగం, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

భావితరాల భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, ప్రతి సంవత్సరం ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ అందచేస్తున్న జగనన్న విద్యాదీవెనతో అండగా నిలుస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జూలై- సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి 8,09,039 విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ.584 కోట్లను విడుదల చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికంలోనే చెల్లిస్తున్నారని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో జగనన్న విద్యాదీవెన పథకం కింద 4647 మంది విద్యార్థులకు రూ.3,44.38,232ల నగదును అందచేశారని, అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యారంగలో సంస్కరణల కోసం వేలాది కోట్లు ఖర్చు చేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నియోజకవర్గ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని విద్యార్థులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని, బంగారు భవితకు విద్యా ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ విద్యలో అత్యుత్తమంగా రాణించి జగనన్న సంకల్పం, తల్లిదండ్రుల కష్టానికి సార్ధకత చేకూర్చాలని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె కొనసాగుతుంది



**ఉదయగిరి/వరికుంటపాడు, డిసెంబర్ 29 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడిలు గత 18 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. శుక్రవారం నాడు18 వ రోజు సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే డిమాండ్ చేశారు. అలాగే తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. అంగన్వాడీ కుటుంబాలు చాలీచాలని జీతాలతో, పెరుగుతున్న నిత్యవసరల ధరలతో పోటీ పడలేక అప్పుల పాలవుతున్నారని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన నేపథ్యంలో సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్

పెనుకొండ : గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసన్ సంస్థ పర్యటనకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ హాజరు కానున్న నేపథ్యంలో శనివారం పెనుకొండ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, సిపిఎం నాయకులు రమేష్ ను పెనుకొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## 35 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

హిందూపురం, నవంబర్ 4(ఎ.ఎం.ఎస్): శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం ప్రాంతంలో రోడ్డు డ్రైనేజీలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అవార్డు కౌన్సిలర్ నా దృష్టికి తీసుకురావడంతో ఉన్నతాధికారులతో చర్చించి 35 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## పిచ్చి జగన్ ప్రభుత్వాన్ని సాగనంపుదాం: ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, నవంబర్ 4(ఎ.ఎం.ఎస్): పిచ్చి జగన్ సాగనంపి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుందాం అని కళ్యాణదుర్గం టీడీపీ ఇన్చార్జ్ ఉమామహేశ్వరనాయుడు అన్నారు. శనివారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని 13వ వార్డు వడ్డే కాలనీలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు పంచుతూ బాబుని ముఖ్యమంత్రి చేసుకుంటేనే మన ఊరు మనప్రాంతం అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు.

## సీఎం పర్యటనపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

**కదిరి :** కదిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ లు కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన పై సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.

## వాటర్ ఎన్రోల్మెంట్ అప్లికేషన్లు అందజేత

**పుంగనూరు:** పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం జోగివారిపల్లె పంచాయతీలో ఓటర్ ఎన్రోల్మెంట్ స్పెషల్ క్యాంపు ను శనివారం ఇందులో భాగంగా బిఎల్వో సిరాజుద్దీన్ కు కొత్త ఓటర్ నమోదు కోసం గ్రామస్తులు అప్లికేషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా డిఎల్ఓ మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రమణా పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**గంగాధర నెల్లూరు :** కార్వేటి నగరం మండలం , శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత లోకయ్య బంగారమ్మ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని , మరింత అన్నదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

## వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహణ

**పుంగనూరు :** పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కల్లూరు దేవళంపేటలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అనంత కుమారాచార్యులు స్వామి, దేవరులకు విశేష పుష్పాలంకరణ చేశారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. పవిత్ర తీర్థప్రసాదాలను ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఉభయ దారులు అందజేశారు.

# చిరంజీవితో కలిసి సినిమా చేస్తా



వెంకటేశ్‌తో నాకు 40 ఏళ్ల అనుబంధం ఉంది. సంపూర్ణ వ్యక్తిత్వానికి నిర్వచనం వెంకటేశ్''అని అన్నారు మెగాస్టార్ చిరంజీవి. విక్టరీ వెంకటేష్ 75 సినిమాల ప్రయాణాన్ని పురస్కరించుకొని 'సెలబ్రేటింగ్ వెంకీ 75' పేరుతో గ్రాండ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ "కథలో ఎంపికలో ఒక సినిమాకి మరో సినిమాకి పొంతన లేకుండా ప్రయాణం చేస్తున్నారు వెంకీ. తన 'మల్లీశ్వరి' నాకు ఇష్టమైన చిత్రం. కుటుం బం, యాక్షన్, ప్రేమ కథలు.. ఇలా అన్ని రకాల సినిమాలు చేశాడు. ఈ ప్రయాణం అప్రతిహతంగా సాగాలని కోరుకుంటున్నా. మేం కలిసి సినిమా చేయాలనేది తన కోరికా నా కోరికా కూడా. మంచి కథ కుదిరితే నా సోదరుడు వెంకీతో సినిమా చేయడం అత్యంత ఆనందకర విషయం అవుతుంది''అని అన్నారు. విక్టరీ వెంకటేశ్ మాట్లాడుతూ "గురువు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన 'కలియుగ పాండవులు'తో నా ప్రయా ణం మొదలైంది. దాసరి నారాయణరావు, కె.విశ్వనాథ్ తదితర అగ్ర దర్శకులతో కలిసి పనిచేయడం అద్భుతమైన అనుభవం. అభిమానుల ప్రేమతోనే ఇన్ని సినిమా లు చేశాను.జయాపజయాల్ని చూడకుండా నేను చేసిన విభిన్న చిత్రాల్ని గమనించి ప్రోత్సహించారు. మొదట్లో 'విక్టరీ' అనేవారు. తర్వాత 'రాజా' అని పిలిచారు. కొన్నాళ్లు 'పెళ్లికాని ప్రసాద్' అన్నారు. తర్వాత 'పెద్దోడు', 'వెంకీ మామ' అన్నారు. ఇలా పిలుపు మారినా ప్రేమ మాత్రం తగ్గలేదు. అందుకే ఎప్పటికప్పుడు మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నాను. నా 75వ చిత్రం 'సైంధవ్' గొప్ప సినిమా అవుతుంది. జనవరి 13న అందర్నీ అలరిస్తుంది. నా ప్రయాణంలో కుటుంబం అందించిన ప్రోత్సాహం ఎంతో గొప్పది. చిరంజీవితో కలిసి త్వరలోనే సినిమా చేస్తా''అని తెలిపారు. ఈ వేడుకలో కె.రాఘవేంద్రరావు, నాని, రానా, సురేశ్ బాబు, అనిల్ రావిపూడి, బాబీ, శైలేశ్ కొలను, శ్రీవిష్ణు, బ్రహ్మానందం, అలీ, నిఖిల్, విశ్వక్‌సేన్, అడివిశేష్, దామోదర్ ప్రసాద్, విజయ్‌భాస్కర్.కె, ముప్పలనేని శివ, భీమనేని శ్రీనివాసరావు, బెల్లంకొండ సురేశ్, రామ్ ఆచంట, గోపి ఆచంట, టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల, వెంకట్ బోయనపల్లి, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహానీ శర్మ, ఆండ్రియా, 'సైంధవ్' టీమ్ పాల్గొన్నారు.

# దిల్ రాజు సంస్థలో బేబి

బేబి.. గత కొన్నేళ్లలో వచ్చిన చిన్న సినిమాల్లో అతి పెద్ద సంచలనంగా చెప్పుకోవాలి. ఈ సినిమాతో చాలామంది జీవితాలు మారిపోయాయి. దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత ఎస్కేఎన్ కలిసి వరుసగా సినిమాలు అనౌన్స్ చేస్తున్నారు.వీరి కలయికలో నాలుగు సినిమాలు రాబోతున్నాయి. హీరో ఆనంద్ దేవరకొండ కూడా బిజీ అయిపోయాడు. హీరోయిన్ వైష్ణవి చైతన్య చేతికి మూణ్నాలుగు ప్రాజెక్టులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. అందులో ఒకటి బేబీ హీరో ఆనంద్ దేవరకొండతో కలిసి చేస్తున్న సినిమానే. దాని గురించి ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చింది. తాజాగా వైష్ణవి చైతన్య అందుకున్న పెద్ద అవకాశం గురించి వార్త బయటకు వచ్చింది వైష్ణవి అందుకున్న ఓ పెద్ద అవకాశం గురించి అనౌన్స్మెంట్ వచ్చింది. ఆమె అగ్ర నిర్మాత దిల్ రాజు బ్యానర్లో నటించబోతుండడం విశేషం. దిల్ రాజు సోదరుడి కుమారుడు ఆశిష్ హీరోగా తెరకెక్కనున్న కొత్త చిత్రంలో వైష్ణవి చైతన్య కథానాయక నటించబోతోంది. అరుణ్ భీమవరపు అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. రౌడీ బాయ్స్ మూవీ తో హీరోగా పరిచయం అయిన ఆశిష్ ఇప్పటికే సెల్ఫిష్ అనే మరో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యే అతడి మూడో సినిమా అనౌన్స్ అయింది. ఆ చిత్రంలో వైష్ణవి హీరోయిన్ గా ఎంపికైంది. ఇందులో ఆమె ఒక మోడరన్ అమ్మాయి పాత్ర చేస్తున్నట్లు తన ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతుంది. ఈ చిత్రానికి 'లవ్ మి' అనే ట్రెండీ టైటిల్ అనుకుంటున్నారు. ఎంఎం కీరవాణి, పీసీ శ్రీరామ్ అండ్ లాంటి లెజెండరీ టెక్నీషియన్లు ఈ సినిమాకు పని చేస్తుండడం విశేషం. కొంచెం పెద్ద బడ్జెట్లోనే ఈ సినిమాను నిర్మించబోతోందట దిల్ రాజు ఫ్యామిలీ.





# హమ్మయ్య ఓ పని పూర్తయింది

మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సినిమా గుంటూరుకారం. ఈ సినిమాకు సంబంధించి ఓ ప్రహసనం పూర్తయింది. ఎట్టకేలకు ఈ సినిమా షూటింగ్ ముగిసింది.సినిమాకు గుమ్మడికాయ కొట్టేశారు. అప్పుడెప్పుడో ఏడాదిన్నర కిందట మొదలైన ఈ సినిమా, ఈరోజు పూర్తయింది. ఆది నుంచి గుంటూరు కారం సినిమా షూటింగ్ పడుతూలేస్తూ సాగింది. మధ్యలో ఓ 2-3 సార్లు షూటింగ్ కూడా ఆగిపోయింది. ఎందుకైనా మంచిదని టాకీతో మొదలుపెట్టి, ముందు అది పూర్తిచేశారు. ఆ తర్వాత రిలీజ్ డేట్ ప్రకటించారు.విడుదల తేదీ ప్రకటించిన తర్వాత ప్యాచ్ వర్క్ తో పాటు, సాంగ్స్ షూట్ స్టార్ట్ చేశారు. అప్పుడు కూడా కొన్ని ఇబ్బందులు తప్పలేదు. మాంటేజ్ సాంగ్ కు భారీ తారాగణం కావాల్సి వచ్చింది. అప్పటికే షెడ్యూల్స్ లేట్ అవ్వడంతో, కాల్షీట్లు సెట్ కాలేదు. మొత్తానికి ఎలాగోలా అన్ని షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేశారు. చివరగా మహేష్-శ్రీలీల పై ఓ మంచి మాస్ సాంగ్ షూట్ చేశారు. ఈ షూట్ ఇలా పూర్తిచేసి, అలా విదేశాలకు వెళ్లాడు మహేష్. కుటుంబంతో కలిసి న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయబోతున్నాడు. ఇటు యూనిట్ మాత్రం జనవరి 12న టార్గెట్ ను అందుకోవడం కోసం కష్టపడుతోంది.

# బార్బీ లాల్‌గా కాజల్!

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడిరగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్సింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి.తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాళ్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొళయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండిరగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్ -కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళ్తున్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**